● ఎడిటర్: దానూరి శ్రీనివాస్

https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ✍ ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి: 13 సంచిక: 240, పేజీలు: 14, వెల: రూ.5/- | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం 08, మే 2026





## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

- రిపీటెడ్‌గా పట్టుబడితే పిడి యాక్ట్ పెట్టే ఆలోచన
- ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు
- సమీక్షలో డిజిపి సివి ఆనంద్

**హైదరాబాద్, మే 07 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని మిగతా..2లో

## గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

- నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు



**చెన్నై,మే7మే (ప్రజా ప్రతిభ):** తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన టివికె అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం మిగతా..2లో

## రేవంత్ రెడ్డి తెలంగాణ లూటర్

- కేరళ ప్రచారంలో పాల్గొన్న సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లిఖార్జున ఖర్గే లాంటి వాళ్లంతా పప్పు సుద్దలేనా?
- హైదరాబాద్ బీజేపీ కార్యకర్తలారా...షో పుటప్ రాజకీయాలొద్దు
- సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ నాయకుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**సికింద్రాబాద్,మే 07 (ప్రజా ప్రతిభ):** జై శ్రీరాం, జై తెలంగాణ నినాదాలతోనే ఢిల్లీ నుండి నిధులు వస్తున్నాయి. జై శ్రీరాం నినాదాలవల్లే ప్రధాని మిగతా..2లో

## పిఠాపురంలో వర్మ అవుట్

- టీడీపీ ఇన్చార్జి పదవి నుంచి తొలగించిన నాయకత్వం
- దానికి బదులు త్వరలో కమిటీ ప్రకటన
- నాకు ముందే తెలుసున్న వర్మ
- నేను చెప్పిన తర్వాతనే తొలగించారన్న వర్మ
- కార్యకర్తల భేటీలో మాత్రం భావోద్వేగం



**అమరావతి,మే 07 (ప్రజా ప్రతిభ):** అనుకున్నదే జరిగింది. పిఠాపురంలో జనసేన దళపతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయంగా ఇబ్బందికరంగా మిగతా..2లో



# అభివృద్ధిలో పోటీ ఉండాలి

- బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి
- రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ... వారానికో శంకుస్థాపన
- వేగంగా పనిచేయాలి... అంతే వేగంగా అభివృద్ధి చూపించాలి
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదు
- పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యం
- జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

**అమరావతి,మే 07 (ప్రజా ప్రతిభ):**

అభివృద్ధి సహా వివిధ రంగాల్లో బెంచ్ మార్క్ సెట్ చేసేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడుకునేవారో... ఇప్పుడేం మాట్లాడుకుంటున్నారో ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామస్థాయి ఉద్యోగులను కూడా మోటివేట్ చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లే తీసుకోవాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో రెండు రోజులపాటు జరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు. గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలు పడిన రోడ్లతో విధ్వంసమైంది. అందరి సహకారంతో అలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కి... వ్యవస్థలను గాడిలో పెట్టగలిగాం. ప్రజా ప్రతినిధులు-అధికా రుల కలయికే ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత. ఇప్పుడు సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తున్నాం. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### W-D-WC.. ఇదో సైకిల్


"అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. మంత్రుల నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధి, ఉద్యోగి వరకూ అంతా బాధ్యతగా ఉండాలి. వచ్చిన ఫిర్యాదులు వందశాతం పరిష్కారం కావాల్సిందే. ఆర్థికేతర ఫిర్యాదులను పరిష్కరించకుండా.. కొందరు పైకి కిందకు ఫైళ్లు తిప్పుతున్నారు... వాటిని తక్షణం పరిష్కరించాలి. ఆర్థికపరమైన ఫిర్యాదుల గురించి కూడా విచారణ చేసి సరైన వాటిని పరిష్కరించాలి. 2027 మార్చి నాటికల్లా రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన కావాలి. సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచనలు చేస్తే సుపరిపాలన అందించినట్టే. డబ్బులు లేవనడం కాదు... సంపద సృష్టికి పని చేయాలి... చేద్దాం. వెల్ఫేర్, డెవలప్మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఓ సైకిల్. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో భద్రత, భరోసా కల్పించాం. పీ4తో ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం. 26 కొత్త పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ అంటే నమ్మకాన్ని కల్పించాం. రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాన్ని డ్రైవ్ చేయడమనేది గర్వంగా ఉండేది. కాలేజీ రోజుల్లో ఎన్ ఫీల్డ్ డ్రైవ్ చేయడాన్ని గొప్పగా ఫీలయ్యేవాళ్లం. అలాంటి రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థను ఏపీకి తెచ్చాం. రూ. 23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల మేర ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ ఎనర్జీతో పాటు గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తి దిశగా ముందుకు వెళుతున్నాం. డేటా, ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుంది. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకోగలుగుతున్నాం. వేసవిలో దేశ ప్రజలను చల్లబరిచే ఏసీలు మన రాష్ట్రం నుంచే సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం."అని సీఎం వివరించారు.

### బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేసే కలెక్టర్లే నోడల్ ఆఫీసర్లు

"గత ప్రభుత్వం అనవసరంగా ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో పెట్టేసింది. కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోతున్న పరిస్థితి ఉంది. భూముల విషయంలో జీరో ఎర్రర్ రికార్డులు తయారు చేయాలి. రోడ్లు, వంతెనలు, ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి. ప్రతీ మూడు నెలలకూ నిర్వహించే కలెక్టర్ల సదస్సు మంత్రులు, అధికారులకు క్వార్టర్లీ పరీక్షలు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరికీ భయపడాల్సిన అవసరమే లేదు. పబ్లిక్ రిలేషన్స్ ఎంతో ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యం. లాస్ట్ మైల్ లో ఉండే ఉద్యోగిని కూడా మోటివేట్ చేస్తే అద్భుతంగా పని చేయగలరు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చి 0.30 పైసల మేర కొనుగోలు వ్యయం తగ్గించాం. మరో 0.30 పైసలు త్వరలోనే తగ్గిస్తాం... తొలిసారి ట్రూ డౌన్ చేయగలిగాం. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాం... ఆన్ లైన్ లో పన్నులు కట్టారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి టాపర్ల ఫోటోలతో యాడ్ ఇచ్చాం. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా యని చాటి చెప్పాం. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ దిశగా అడుగులు వేస్తున్నాం. అన్ని రంగాల్లో... అన్ని వ్యవస్థల్లో ఏపీ పనితీరు బెంచ్ మార్క్ గా మారాలి. జిల్లాలు, కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి. జిల్లాల్లో అమలు చేసే ఉత్తమ పద్ధతులను బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేస్తాం... ఆ కలెక్టర్లనే వాటికి నోడల్ ఆఫీసరుగా పెడతాం. సీయింగ్ ఇజ్ బిలీఫ్ అనే విధానంలో 3 రోజుల కార్యదర్శులు, 6 రోజులు హెచ్వోడీలు, 8 రోజులు కలెక్టర్లు ఫీల్డ్‌కు వెళ్లాలి.

సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించుకోవాలి. రిజల్ట్ ఓరియేంటేష నుతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్.. దీన్ని గుర్తు పెట్టుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఈజ్ నాట్ స్లోగన్... గవర్నెన్స్ డిసైడ్స్ ద స్పీడ్ ఆఫ్ గ్రోత్. ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్.. అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందుతాయి."అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.




## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మే 07 (ప్రజా ప్రతిభ):** అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు మిగతా..2లో



## ప్రజలు ఇచ్చిన బాధ్యత ప్రకారం ప్రతిపక్షంలో కూర్చుంటాం

- స్టాలిన్ కీలక వ్యాఖ్యలు
- బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా పనిచేస్తామన్న స్టాలిన్
- అధికారం కోసం డీఎంకే అడ్డదారులు తొక్కదని వ్యాఖ్య
- ఎమ్మెల్యేలంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశం

**తమిళనాడు, మే 07 (ప్రజా ప్రతిభ):** తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతున్న నేపథ్యంలో, ఆపద్ధర్మ మిగతా..2లో



## అడవిని మింగేస్తున్న 'అవినీతి' తిమింగలాలు

- ఏసీబీ ఉచ్చులో భద్రాచలం ఎఫ్‌డీఓ!
- వసూళ్ల రాణి 'సుజాత'.. అడ్డంగా బుక్కైన 'కృష్ణయ్య'
- రూ.10 లక్షలకు బేరం.. రూ. 3.5 లక్షలు నొక్కుతుండగా 'సుజాత, కృష్ణయ్య' అరెస్ట్
- ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో పక్కా ప్రణాళికతో దాడి

**భద్రాచలం, మే 07 (ప్రజా ప్రతిభ):** భద్రాచలం అటవీశాఖలో తిష్టవేసిన అవినీతి సామ్రాజ్యంపై ఏసీబీ అధికారులు పిడుగులా విరుచుకుపడ్డారు. చట్టాన్ని రక్షించి, ప్రకృతిని కాపాడాల్సిన అధికారులే 'కాసుల' కక్కుర్తితో బేరసారాలకు దిగడం జిల్లాలో పెను సంచలనం సృష్టించింది. గురువారం భద్రాచలం మిగతా..2లో

## బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

- శనివారం (మే 9) కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం
- పశ్చిమ బెంగాల్ శాసనసభను రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి
- ముగిసిన ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ పదవీకాలం



- ఎన్నికల తర్వాత రాజీనామాకు నిరాకరించడంతో ఏర్పడిన సంక్షోభం
- ఈవీఎంల ట్యాంపరింగ్ వల్లే బీజేపీ గెలిచిందని మమత ఆరోపణ
- శనివారం (మే 9) కొలువుదీరనున్న కొత్త బీజేపీ ప్రభుత్వం

**పశ్చిమ బెంగాల్, మే 07 (ప్రజా ప్రతిభ):**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు (మే 7) అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో మమతా బెనర్జీ మిగతా..2లో

## తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు**

- మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాలు
- రూ.10 లక్షల రుణానికి వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందన్న సీతక్క
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.25,228 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు వెల్లడి




**హైదరాబాద్, మే 07 (ప్రజా ప్రతిభ):**

మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. స్వయం సహాయక బృందాలు తీసుకునే రూ.10 లక్షల రుణానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను గురువారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు సీతక్క తెలిపారు.

మహిళా సంఘాల రుణాల వడ్డీ కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణమవుతుందని వ్యాఖ్యానించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీతక్క తెలిపారు.

https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
PRAJA PRATIBHA NEWS
శుక్రవారం 08, మే 2026

# బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి పదవి అధికారికంగా ముగిసింది.

"భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174, క్లాజ్ 2 ప్రకారం నాకు దఖలుపడిన అధికారాలను ఉపయోగించి, పశ్చిమ బెంగాల్ శాసనసభను 2026 మే 7 నుంచి రద్దు చేస్తున్నాను" అని గవర్నర్ తన నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలను అంగీకరించని మమతా బెనర్జీ, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తడంతో గవర్నర్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.

మరోవైపు, ఈ పరిణామంపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) ట్యాంపరింగ్ ద్వారానే బీజేపీ గెలిచిందని ఆమె ఆరోపించారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీతో కుమ్మక్కై తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నిందని విమర్శించారు. బీజేపీ విజయాన్ని "అనైతికం" అని ఆమె అభివర్ణించారు. గవర్నర్ నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. శనివారం (మే 9) బీజేపీ నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరనున్నట్టు సమాచారం.

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి తెలంగాణ లూటర్

మొదటిపేజీ తరువాయి..

మోదీ రూ.8.500 కోట్ల నిధులతో తెలంగాణలో అభివృద్ధి పనులను ప్రారంభించబోతున్నారు. జై శ్రీరాం, జై తెలంగాణ, జై బీజేపీ నినాదాలతో మేం ఢిల్లీ నుండి నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం.

కాంగ్రెసోళ్లు మాత్రం తెలంగాణ సొమ్మును ఢిల్లీ పెద్దలకు దోచి పెడుతున్నారు. హిందీ మాట్లాడే మోదీ, 12 ఏళ్లలో తెలంగాణకు రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులు వెచ్చించారు. తెలుగు మాట్లాడే రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తూ తెలంగాణ ప్రజల ఇజ్జత్ తీస్తున్నారు.ఎవరు గొప్పో మీరే ఆలోచించండి.

రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ కాదు... తెలంగాణ లూటర్. కేరళలో 2 సభల్లో పాల్గొన్నంత మాత్రాన రేవంత్ రెడ్డే గెలిపించారని చెప్పడం విడ్డూరం. కేరళ ప్రచారంలో పాల్గొన్న సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లిఖార్జున ఖర్గే లాంటి వాళ్లంతా పప్పు సుద్దలేనా?

రాహుల్ గాంధీ సీట్లో ఎప్పుడెప్పుడు కూర్చోవాలా? అని రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నారు. బెంగాల్‌లో పొరపాటున టీఎంసీ అధికారంలోకి వచ్చి ఉంటే ఎన్నో అరాచకాలు జరిగేవి. టీఎంసీ అధికారంలోకి వస్తుం దనే భావనతో బంగ్లా అక్రమ చొరబాటుదారులు, టీఎంసీ గూండాలు హిందూ అమ్మాయిలను రేప్ చేయాలని లాడ్జీలు బుక్ చేసుకున్నారు. అలాంటి గూండాలను ఎదురించి కార్యకర్తలు పోరాటాలు, బలిదానాలు చేయడంవల్లే బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి వచ్చింది.

బెంగాల్ స్ఫూర్తితో తెలంగాణలో పోరాడదాం. బీజేపీని అధికారం లోకి తీసుకొద్దాం. మోదీ బహిరంగ సభకు లక్షలాది మందిని తరలిద్దాం. కనీవినీ ఎరగని రీతిలో ఈనెల 10న జరిగే బహిరంగ సభను సక్సెస్ చేద్దాం.

హైదరాబాద్ బీజేపీ కార్యకర్తలారా...షో పుటప్ రాజకీయాలొద్దు. మోదీ సభ సక్సెస్ విషయంలో మీ దమ్మేందో చూపండి. కనీ వినీ ఎరగని రీతిలో జన సమీకరణ చేయండి.

# గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ, నేడురాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది.

తమిళనాడు కాంగ్రెస్ కమిటీ గవర్నర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నేడు చెన్నైలోని గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చింది. కేవలం చెన్నైలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఈ నిరసనలకు శ్రీకారం చుట్టింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు కేవలం కాలయాపన చేయడమే నని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఉన్న టివికెకి, కాంగ్రెస్ (5 సీట్లు) వామపక్షాల మద్దతు కలిపితే మెజారిటీకి చేరువలో ఉన్నామని, ఈ తరుణంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. 'ప్రజలు మార్పును కోరుకున్నారు,

కానీ గవర్నర్ మాత్రం ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

కాంగ్రెస్ పిలుపుతో తమిళనాడులో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే టివికె కార్యకర్తలు ఆందోళనలో ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తోడవడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా ఈ ఆందోళనలకు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే అధినేత విజయ్‌ను వెంటనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాలని కాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించుకుని బీజేపీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని చూస్తోందని.. అందుకోసమే, నేటి ఉదయం నుంచే తమిళనాడులోని అన్ని ప్రధాన పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులు రోడ్ల మీదకు రానున్నాయని కాంగ్రెస్ ప్రకటించింది.

# అడవిని మింగేస్తున్న 'అవినీతి' తిమింగలాలు

మొదటిపేజీ తరువాయి..

ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన మెరుపు దాడిలో ఎఫ్‌డీఓ సుజాత, డీఆర్ఓ కృష్ణయ్య రూ. 3.5 లక్షల లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు.

### బెదిరించి.. బేరమాడి.. బుక్కయ్యారు!

చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో రోడ్డు పనుల వల్ల కొన్ని చెట్లు దెబ్బతినడమే ఆ అధికారులకు ఆదాయ వనరుగా మారింది. బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తూ, భారీ జరిమానాలు విధిస్తామని, జైలుకు పంపుతామని ఎఫ్‌డీఓ సుజాత 'కేసు' అస్త్రాన్ని ప్రయోగించారు. ఈ గండం నుంచి గట్టెక్కాలంటే రూ. 10 లక్షలు సమర్పించుకోవాలని కరాఖండిగా తేల్చిచెప్పారు. పలు దఫాలుగా జరిగిన చర్చల తర్వాత, మొదటి విడతగా రూ. 3.5 లక్షలు ఇస్తేనే ఫైలు కదులుతుందని హుకుం జారీ చేశారు.

### ఏసీబీ 'ఆపరేషన్'.. పక్కా స్కెచ్

లంచం ఇచ్చుకోలేని బాధితులు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్‌ను ఆశ్రయించడంతో అవినీతి తిమింగలాల వేట మొదలైంది. ఏసీబీ సూచనలతో బాధితులు నగదును అందజేస్తుండగా, మారువేషంలో ఉన్న అధికారులు ఒక్కసారిగా దాడి చేశారు. ఎఫ్‌డీఓ సుజాత, డీఆర్ఓ కృష్ణయ్యల చేతులు రసాయన పరీక్షలో 'ఎర్రగా' మారడంతో వారి పాపం పండినట్లయింది. కార్యాలయంలోనే నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ బృందం, వారిని అక్కడికక్కడే అదుపులోకి తీసుకుంది.

### వణుకుతున్న అటవీశాఖ.. లోతుగా విచారణ

ఏసీబీ దాడులతో భద్రాచలం అటవీశాఖ కార్యాలయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గంటల తరబడి సాగిన ఈ సోదాల్లో అధికారులు పలు కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

### వసూళ్ల రాణి ఎవరు..?:

ఈ అవినీతి నెట్‌వర్క్‌లో సూత్రధారులు, పాత్రధారుల కోసం ఏసీబీ ఆరా తీస్తోంది.

**పాత పాపాలు:** గతంలోనూ ఇలాంటి బెదిరింపు వసూళ్లు ఏమైనా జరిగాయా..? అనుమతుల పేరిట ఎంత నొక్కారు..? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

పట్టుబడిన అధికారులను విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు. ప్రకృతిని కాపాడాల్సిన చేతులే నోట్ల కట్టల కోసం చాచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- 'ప్రజా ప్రతిభ' ప్రత్యేక ప్రతినిధి
(డి. నరేష్), భద్రాచలం

# ప్రజలు ఇచ్చిన బాధ్యత ప్రకారం ప్రతిపక్షంలో కూర్చుంటాం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు తాము ప్రతిపక్షంలో కూర్చుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఇచ్చిన బాధ్యతను గౌరవిస్తూ, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా పనిచేయడమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కే సంప్రదాయం డీఎంకేది కాదని అన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కోసం ఇతర పార్టీల నుంచి ఎలాంటి ప్రతిపాదనలు వచ్చినా, పార్టీ తీసుకునే నిర్ణయానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని ఆదేశించారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలకు మద్దతిచ్చే ప్రయత్నాలు చేయకూడదని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ ఐక్యత ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.

తమిళనాడు అభివృద్ధిని కాంక్షించే వారు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్యాంగ సంక్షోభానికి ఎట్టి పరిస్థితుల్లో తావివ్వకూడదని అన్నారు. డీఎంకే ఎప్పుడూ ప్రజల వైపు ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించగా... డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా, ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 118. విజయ్ పార్టీకి ఇంకా ఎమ్మెల్యేల మద్దతు కావాల్సి ఉండడంతో... డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు చేతులు కలిపి, వారి మిత్ర పక్షాలను కలుపుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందంటూ కొన్ని కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే స్టాలిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు.

ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్‌ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు.

ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో వర్మ అవుట్

మొదటిపేజీ తరువాయి..

పరిణమించిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మను నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా తొలగిస్తూ నాయకత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

కూటమికి-పవన్‌కు ఇబ్బంది రాకూడదన్న ముందుచూపుతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. గత రెండేళ్లుగా పిఠాపురంలో జనసేన నేతలతో వర్మ సహా టీడీపీ శ్రేణులు తరచూ ఘర్షణ పడుతూ రోడ్డెక్కడం టీడీపీ-జనసేనకు ఇబ్బందిగా పరిణమించింది.

జనసేన నేతలు తమ ఫ్లెక్సీల్లో టీడీపీ అధినేత, సీఎం చంద్ర బాబు ఫొటో పెట్టకపోవడంపై వర్మ బహిరంగంగా ఆగ్రహించడం, జనసేన నేతలు ఆయనను అడ్డుకోవడం, ఆ క్రమంలో తాజాగా చేయి చేయిచేసుకోవడం వరకూ వెళ్లిన వైనం మీడియాను ఆకర్షించింది. దీనితో ఈ రచ్చకు తెరదించాలన్న లక్ష్యంతోనే వర్మను ఇన్చార్జి పదవి నుంచి త ప్పించినట్లు కనిపిస్తోంది.

అయితే పిఠాపురంలో టీడీపీ శ్రేణులు ఈ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్న వర్మను తొలగించడమంటే, జనసేన చర్యలను బలపరచడమేనని స్పష్టం చేస్తున్నారు. వర్మకు సహజంగా దూకుడు ఎక్కువయినప్పటికీ, లౌక్యంగా వ్యవహరించరన్న విమర్శ ఉన్నప్పటికీ.. పార్టీ కోసం ధైర్యంగా పనిచేసే అలాంటి సైనికుడిని పక్కకుతప్పించడం భావ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. టీడీపీ అధిష్ఠానం పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మార్పులు చేయబోతోంది. ఏకంగా పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల నుంచి మాజీ ఎమ్మెల్యే వర్మను తప్పించింది.

త్వరలో పిఠాపురం నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ అధిష్ఠానం ఈ కమిటీ నియామకంపై కసరత్తు చేస్తోంది.. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేస్తారనే టాక్ వినిపిస్తోంది. ఉన్నట్టుండి వర్మను పిఠాపురం టీడీపీ బాధ్యతల నుంచి తప్పించడం చర్చనీయాంశంగా మారింది.

ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పిఠాపురంలో టీడీపీ కార్యకర్తలతో వర్మ సమావేశమయ్యారు. మీడియాతో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు.. కన్నీళ్లు ఆపుకోలేక ప్రెస్‌మీట్ మధ్యలో నుంచి వర్మ వెళ్లి పోయారు. తనను పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ పదవి నుంచి తప్పించడంపై వర్మ స్పందించారు.

అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానన్నారు. గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేయాలని అధిష్ఠానం ఆదేశించిందని, తాను ఎప్పుడూ పార్టీ బలోపేతం కోసమే పనిచేశాను వ్యతిరేకంగా పనిచేయలేదన్నారు. పిఠాపురం కూటమిలో ఇబ్బందులు లేకుండా ఉండాలని తానే కమిటీని వేయమని మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్‌ను కోరానన్నారు. పిఠాపురంలో తెలుగు దేశం పార్టీ క్రమశిక్షణగా ఉంటుంది.. అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామన్నారు.

పిఠాపురం కూటమిలో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని వర్మ అనుచరులతో చెప్పినట్లు తెలుస్తోంది.

తాను పార్టీపరంగా అన్నిపనులు చేసుకుంటున్నానని.. తాను ఒక్కడినే పనిచేయడం ఇబ్బందిగా ఉంది కాబట్టి మంత్రి లోకేష్‌కు తెలియజేసినట్లు వారితో చెప్పుకొచ్చినట్లు సమాచారం. అందుకే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వర్మ అనుచరులతో చెప్పినట్లు తెలుస్తోంది. కొన్ని రాజకీయ పరిణామాలతో టీడీపీలో మార్పులు చేస్తారని, పార్టీ బావుండేలా అధిష్ఠానం చూడాలంటున్నారు. పిఠాపురంలో టీడీపీని నేతలే నిర్వహిస్తారని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా తాను పూర్తిగా సహకరిస్తారని చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తం మీద మాజీ ఎమ్మెల్యే వర్మను పిఠాపురం టీడీపీ బాధ్యతల నుంచి తప్పించడం ఆసక్తికరంగా మారింది.

### తమ్ముళ్ల మద్దతు వర్మకే!

కాగా ఇన్చార్జి నుంచి వర్మను తప్పిస్తూ తీసుకున్న నిర్ణయం పిఠాపురం తమ్ముళ్లకు ఏమాత్రం రుచించడం లేదు. సగటు పార్టీ కార్యకర్త ఈ నిర్ణయాన్ని సమర్ధించకపోవడం- మెజారిటీ శ్రేణులంతా ఆయననే సమర్థిస్తుండటం ప్రస్తావనార్హం.

తన విజయం వెనక వర్మ కష్టం ఉందని, ఆయన లేకపోతే తాను గెలిచేవాడిని కాదని, ఆయనకు ఏం చేసినా తక్కువేనంటూ గతంలో స్వయంగా పవన్ ఆయనకు సన్మానం చేసిన విషయాన్ని తమ్ముళ్లు గుర్తు చేస్తున్నారు. నిజానికి పిఠాపురంలో వర్మకు పవన్‌తో ఎలాంటి సమ స్యలూ లేవని, పార్టీలో వైసీపీ నుంచి చేరిన కొందరు నాయకులతోనే టీడీపీకి సమస్యలు వస్తున్నాయని తమ్ముళ్లు చెబుతున్నారు.

ఈ విషయంలో తొలినుంచీ జనసేనలో ఉన్న కార్యకర్తలతో కూడా ఎలాంటి ఇబ్బంది లేదని, నిజానికి టీడీపీ-జనసేన శ్రేణులు కలసి మెలసి ఉంటున్నారని గుర్తుచేస్తున్నారు. అయితే వైసీపీ నుంచి వచ్చిన వారి రాజకీయం వల్లే కూటమిలో దూరం పెరిగిందని, వారిని నియంత్రించడంలో పవన్ కల్యాణ్ విఫలమయ్యారని టీడీపీ నేతలు విశ్లేషిస్తున్నారు. నిజానికి టీడీపీతో సఖ్యత-సమన్వయం అంశంపై పవన్ కూడా తొలి నుంచీ శ్రద్ధ తీసుకుంటే ఈ సమస్య వచ్చేది కాదంటున్నారు.

ఏదేమైనా పార్టీ కోసం ఎవరికీ భయపడకుండా పనిచేసే వర్మ లాంటి అంకితభావం ఉన్న నేతను తొలగించడం చెడు సంకేతాలు పంపించమేనంటున్నారు. ఈ ప్రభావం జనసేన ఎమ్మెల్యేలు ప్రాతి నిధ్యం వహిస్తున్న 20 నియోజకవర్గాలపై పడే ప్రమాదం లేకపోలేదంటున్నారు.

### వర్మ తొందరపడ్డారా?

అయితే ఈ విషయంలో టీడీపీ నాయకత్వం భావన మరోలా ఉంది. కూటమిలో పవన్ చేరిన తర్వాతనే అధికారం వచ్చినందున, పవన్‌ను గౌరవించాల్సిన అవసరం-ధర్మం టీడీపీపై ఉందన్నది నాయకత్వ భావనగా కనిపిస్తోంది. పవన్‌కు సొంత నియోజకవర్గంలో తమ పార్టీ వల్ల ఇబ్బంది వస్తే, ఆ ప్రభావం కూటమిపై పడుతుందన్నది టీడీపీ నాయకత్వ అసలు ఆందోళన.

పైగా ప్రభుత్వాన్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టకుండా పవన్ సహకరి స్తుంటే, వర్మ ఆయనకు చికాకులు తెప్పించడం మంచిదికాదన్నది నాయకత్వ భావన. ఈ భావనతోనే వర్మకు ఎలాంటి పదవి ఇవ్వలేదని, ఒకే నియోజవర్గంలో రెండు పవర్ సెంటర్లు ఉండటం వల్ల.. కూటమికి నష్టమన్న ముందుచూపుతోనే, వర్మకు ఎలాంటి నామినేటెడ్ పదవి ఇవ్వనట్లు కనిపిస్తోంది.

అందుకే ఆయనకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే హోటల్ ప్రాజెక్టు కట్టబెట్టారని చెబుతున్నారు. కాగా జనసేనతో ఘర్షణ వద్దని అనేక సార్లు వర్మకు చెప్పి చూసినా.. ఆయన ధోరణి మారకపోవడంతోనే, వర్మను ఇన్చార్జి నుంచి తప్పించినట్లు కనిపిస్తోంది. ఈ వ్యవహారానికి వర్మ స్వయంకృతమే కారణమని అటు టీడీపీ లోని మరో వర్గం కూడా భావిస్తోంది.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో తెలంగాణలో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్షలో
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్:** ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు.

పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్,వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికారయంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతా యన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దఖలు పరిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్ధిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.




గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరైనా వివిధ కారణాలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు.

ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్ధిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అర్హులైన పేదలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు.

### ఎస్.కోట నియోజకవర్గంలోని 4 ఆలయాలకు

# 'ధూపదీప నైవేద్య' పథకం మంజూరు


### - సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం

### రామనారాయణ రెడ్డిలకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కృతజ్ఞతలు



**శృంగవరపుకోట, మే 07.( ప్రజా ప్రతిభ- ఎం. రమణ )**

శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల అభివృద్ధికి మరియు అర్చకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు 'ధూపదీప నైవేద్య పథకం' కింద ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదాయం తక్కువగా ఉన్న దేవాలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్య కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలనే ఉద్దేశంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తొలి విడతలో నియోజకవర్గంలోని నాలుగు దేవాలయాలను ఈ పథకానికి ఎంపిక చేశారని వివరించారు.


ANAM RAMANARAYANA REDDY
Minister for Endowments
Government of Andhra Pradesh

Room No. 137, Ground Floor,
Building No. 2, A.P. Secretariat,
Velagapudi, Amaravati - 522 238, A.P.
Phone No. (O) : 0863-244 2138
Fax No.: 0863-244 2029
e-mail: a.ramanarayanareddy@ap.gov.in

తేది:02.05.2026

ఆర్యా!

తమ నియోజకవర్గ పరిధిలోని కొన్ని దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం క్రింద ఆర్థిక సహాయం మంజూరు కోరియున్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తక్కువ ఆదాయంతో నడుస్తున్న ఆలయాల్లో ప్రతిరోజూ ధూపదీప నైవేద్య కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగించాలని, అక్కడ సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు ఉద్దేశించుకున్న ప్రధాన లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ విడతలో (4) ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం క్రింద ప్రతి ఆలయంకు, నెలకు రూ.10,000/- (పదివేల రూపాయలు) (రూ.7,000/- గౌరవ వేతనం మరియు రూ.3,000/- పడితరం) నేరుగా ఆలయ అర్చకుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. (వివరములు).

| ఆలయం పేరు & చిరునామా |
| --- |
| శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం, పావాడ (గ్రా), జామి (మం) |
| శ్రీ గౌరీ రామలింగేశ్వర స్వామి ఆలయం, విజినిగిరి (గ్రా), జామి (మం) |
| శ్రీ రామాలయం ఆలయం, అంబేద్కర్ నగర్, జామి (గ్రా), జామి (మం) |
| శ్రీరామాలయం, చమలపల్లి (గ్రా), వేపాడ (మం) |

మన కూటమి ప్రభుత్వం ఇదే విధంగా, మిగిలిన ఆలయాలకు మరో విడతలో ఆర్థిక సహాయం మంజూరు చేయనున్నట్లు సాజన్యపూర్వకంగా తెలియజేయడమైనది.

భగవత్ సేవలో మీ

(ఆనం రామనారాయణ రెడ్డి)
దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు

శ్రీమతి కోళ్ళ లలిత కుమారి గారు,
శాసన సభ్యురాలు, శృంగవరపుకోట, విజయనగరం జిల్లా

**లబ్ధి చేకూరే ఆలయాల వివరాలు:**

జామి మండలంలోని పావాడ గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం, విజినిగిరిలోని శ్రీ గౌరీ రామలింగేశ్వర స్వామి ఆలయం, జామి (అంబేద్కర్ నగర్) లోని శ్రీ రామాలయం మరియు వేపాడ మండలం చమలపల్లిలోని శ్రీ రామాలయాలకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందనుంది.

**అర్చకులకు ఆర్థిక భరోసా:**

ఈ పథకం కింద ఎంపికైన ప్రతి దేవాలయానికి నెలకు రూ.10,000/- ప్రభుత్వం మంజూరు చేయనుంది. ఇందులో రూ.7,000/- అర్చకులకు గౌరవ వేతనంగా, రూ.3,000/- నిత్య నైవేద్యం (పడితరం) ఖర్చుల నిమిత్తం నేరుగా అర్చకుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయబడతాయి. తమ నియోజకవర్గ విన్నపాన్ని మన్నించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి మరియు దేవాదాయ శాఖ మంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున, అర్చక స్వాముల తరపున ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని మరిన్ని ఆలయాలకు ఈ పథకాన్ని వర్తింపజేసేలా కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

# తెలుగు సాహిత్య సేవకు మరో గౌరవం

### - విశ్వ సాహితీ కళా వేదిక రాష్ట్ర

### కార్యదర్శిగా కవి బుర్రి కుమార్ రాజు నియామకం



**విశాఖపట్నం, మే 7 (ప్రజా ప్రతిభ):**

తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ, సాహిత్య సౌరభాల విస్తరణకు విశేష కృషి చేస్తున్న కవి, రచయిత బుర్రి కుమార్ రాజును విశ్వ సాహితీ కళా వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. విశాఖపట్నం జిల్లా విశ్వ సాహితీ కళా వేదిక అధ్యక్షుడిగా, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా కొనసాగుతున్న బుర్రి కుమార్ రాజు, తెలుగు భాష వికాసం కోసం ఎన్నో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు.

తన నియామకంపై స్పందించిన బుర్రి కుమార్ రాజు, జాతీయ సాహిత్య--సాంస్కృతిక--సామాజిక సేవా సంస్థలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సాహిత్య రంగానికి మరింత సేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టమని పేర్కొన్నారు.

అలాగే, కొల్లి రమావతి తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అప్పగించిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తానని బుర్రి కుమార్ రాజు తెలిపారు.

# విప్లవ జ్వాల అల్లూరి స్ఫూర్తిని రగిలిద్దాం

### - డిఆర్ఓ సుబ్బలక్ష్మి

**అనకాపల్లి జిల్లా బ్యూరో ప్రజా ప్రతిభ (జర్నలిస్ట్ నాగేశ్వరావు) మే 07**

అల్లూరి సీతారామరాజు గారి 102వ, వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ సుబ్బలక్ష్మి ఘన నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఆరిపోని ఒక లివిప్లవాగ్ని జ్వాలలి దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన మహనీయుడని సుబ్బలక్ష్మి కొనియాడారు. అల్లూరి వీర మరణం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య కాంక్షను రగిలించిందని, 'స్వాతంత్ర్యం మే నా జన్మహక్కు' అనే నినాదంతో పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మరియు ఇతర శాఖల అధికారులు మొదలగువారు పాల్గొని నివాళులర్పించారు.



### జామి మండలంలో సామిల్లు

# కలప వ్యాపారస్తుల అక్రమ ఆగడాలు





**శృంగవరపుకోట, మే 7. (ప్రజాప్రతిభ -ఎం. రమణ )**

ఎప్పటికప్పుడు అటవీశాఖ తనిఖీలు లేకపోవడంతో జామి మండలములో ప్రధాన రహదారి పక్కనే నడుస్తున్న కలప, సామిల్లు వ్యాపారస్తుల అక్రమ ఆగడాలు మితిమీరిపోతున్నాయి. కలప నిల్వకు సంబంధించి దుంగల పైన నెంబర్లుండవు. కలప ఎక్కడి నుండి తరలించబడింది, ఎక్కడకు తరలించేది తదితర వివరాలు ఉండవు. కలపను సామిల్లు స్థలంలోనే నిల్వ ఉంచాలనే నిబంధన ఉన్నా చుట్టుపక్కల కలాల్లోను, ప్రధాన రహదారిని ఆటంకపరుస్తూ రహదారి పక్కనే నిల్వ చేస్తున్నారు. కలప వంటి మండే పదార్థాలు పెట్రోల్ బంకు సమీపంలో ఉండకూడదనే నిబంధన ఉన్నా పాటించరు. రెండింటినీ పక్కపక్కనే ఒకరే నిర్వహిస్తున్నట్లు చెప్పడం ఇంకా విడ్డూరం. సామిల్లులు పబ్లిక్ రోడ్లు లేదా వాటి అంచుల వైపు కలపను నిల్వచేయడానికి అనుమతించబడవు. కలపను రహదారి పక్కన నిల్వ చేయడం రహదారి అడ్డంకి, భద్రతా ప్రమాదం, అటవీ నిబంధనల ఉల్లంఘన కింద నేరంగా పరిగణించబడుతుంది. ఎటువంటి క్రేన్లు సహాయం లేకుండా భారీ చెట్ల దుంగలను అక్రమంగా పలుచోట్ల నిల్వచేయడం, నెంబరు ప్లేట్లు లేని ట్రాక్టర్లకు ఈ దుంగలను వేలాడదీసి ప్రధాన రహదారి మీదుగా ఈడ్చుకొని మిల్లు వరకూ తీసుకురావడంతో తరచూ ఈ మిల్లుల పరిసరాల్లో రహదారి పాడైపోతుంది. ప్రజా ఆస్తికి నష్టం వాటిల్లుతుంది. వాహనాల ప్రమాదాలకు కారణమవుతుంది. మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రజా రహదారులపై నెంబర్ ప్లేట్ లేకుండా ట్రాక్టర్ ను నడపడం చట్టవిరుద్ధం. వ్యవసాయ ట్రాక్టర్లతో సహా అన్ని మోటారు వాహనాలు తప్పనిసరిగా రిజిష్టర్ చేయబడి ఉండాలి. వాటి ముందు, వెనుక భాగాల్లో స్పష్టంగా కనిపించే ప్రామాణిక రిజిస్ట్రేషన్ ప్లేట్ ఉండాలి. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం వలన ఐదువేల రూపాయలు వరకు జరిమానాలు విధించవచ్చు. వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకోవచ్చు. ప్రజా ఆస్తుల నష్ట నివారణ చట్టం, 1984 (పి.డి.పి.పి.చట్టం) సెక్షన్ 3 ప్రకారం ప్రజా రహదారులను పాడుజేయడం ఒక నేరం. దీనికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానాలు విధించ బడతాయి. ఈ చట్టం రహదారుల్లో సహా మౌళిక సదుపాయాలు హాని కలిగించే దుశ్చర్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. అంతేకాకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం సురక్షితమైన రహదారులు ప్రాథమిక హక్కుగా పరిగణించబడుతున్నాయి. చట్టాలు ఇంత బలంగా ఉన్నా, శిక్షలు ఇంత కఠినంగా ఉన్నా తనిఖీలు సక్రమంగా లేకపోవడం కారణంగా అమలు కాబడ్డం లేదు. అటవీశాఖాధికారుల, రవాణా శాఖాధికారుల, రహదారులు, భవనాలు (ఆర్ అండ్ బి) శాఖాధికారుల తనిఖీలు ఎప్పటికప్పుడు జరిగితే ప్రజా ఆస్తులకు, పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా కాపాడుకోగలమని సామాజిక కార్యకర్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ అన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్‌పై రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు అవగాహన





**అనకాపల్లి జిల్లా బ్యూరో/ రాంబిల్లి ప్రజా ప్రతిభ మే 7:**

స్థానిక బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ పరిశోధన సంస్థ (ఏ టి ఏ ఆర్ ఐ , జోన్--10) సహకారంతో నిర్వహిస్తున్న ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ మరియు చివరి రోజైన గురువారం రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు (ఎఫ్ పి వో లు) మరిన్ని కీలక అంశాలపై అవగాహన కల్పించారు. గుంటూరుకు చెందిన మాగ్స్ మెన్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్‌కు చెందిన కే. గణేష్, జి. కౌశిక్, జి. సాయి కృష్ణ రిసోర్స్ పర్సన్లుగా పాల్గొని ప్యాకేజింగ్, బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ వ్యూహాలపై శిక్షణ ఇచ్చారు. ఉత్పత్తికి సరైన ధర నిర్ణయించడం, ఏ ప్రాంతంలో విక్రయించాలి, ప్రజలకు ప్రచారం ఎలా చేయాలి, లక్ష్య వినియోగదారులను ఎలా గుర్తించాలి వంటి అంశాలను సోదాహరణంగా వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా ఉత్పత్తులను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకురావడం, మార్కెట్ విస్తరణ ద్వారా వినియోగదారుల సంఖ్యను పెంచుకుని లాభాలు ఆర్జించే విధానాలను తెలియజేశారు. కస్టమర్ అవసరాలను అర్థం చేసుకోవడం, వ్యాపారాన్ని ఎక్కడి నుంచి ప్రారంభించాలి, బ్రాండ్‌ను చెప్పే విధానం మరియు చూపించే విధానం, విలువను ప్రతిబింబించేలా ప్యాకేజింగ్ రూపొందించడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా మాట్లాడుతూ రైతులు "ధర కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ధరను నిర్ణయించే బ్రాండ్‌గా" ఎదగాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు తమ ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి రైతులకు అధిక లాభాలు అందించేలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన ప్రాంతాలకు చెందిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులతో పాటు స్థానిక ఎఫ్‌పీఓల ప్రతినిధులు, బీసీటీ సామాజిక సిబ్బంది మరియు కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# 'ఒక్క నెల - ఒక్క గ్రామం - నాలుగు సందర్శనలు'

### కార్యక్రమానికి శ్రీకారం ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

### - అధికారులు, టీడీపీ నేతలు





**నక్కపల్లి, మే 7,( ప్రజా ప్రతిభ ):**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఒక్క నెల - ఒక్క గ్రామం - నాలుగు సందర్శనలు' కార్యక్రమం బుధవారం నక్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి సత్వరం పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ప్రతి గ్రామాన్ని నెలకు నాలుగు పర్యాయాలు అధికారులు సందర్శిస్తారని తెలిపారు. ముఖ్యంగా భూమికి సంబంధించిన అర్జీలను అక్కడికక్కడే పరిశీలించి, తక్షణ పరిష్కారం చూపుతారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటికే తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ రమ మణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏఓ సీతారామరాజు హాజరయ్యారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణ్ రావు, యూనిట్ ఇంచార్జ్ అడపా గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండుబిల్లి గోవిందు, నాయకులు ఉమా మహేశ్వర రావు, వెంకటేష్, పృథ్వీతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. "కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంతో గ్రామస్థాయిలోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని టీడీపీ నేతలు ఈ సందర్భంగా అన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**నాతవరం, మే ,07,(ప్రజా ప్రతిభ)**

పారిశుద్ధ్యనికి ప్రాధాన్యం ఇవ్వాలని మండల పరిషత్ ఏవో పీ, పార్థసారథి అన్నారు గురువారం నాతవరం పంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను మండల పరిషత్ ఏఓ పీ.పార్థసారథి గురువారం పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువలు, చెత్త సేకరణ కేంద్రాలను సందర్శించి పారిశుధ్య పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు.

స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేలా ఆదేశించారు. కాలువల్లో మురుగు నిల్వ లేకుండా చూడాలని, తాగునీటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన గ్రామాన్ని ఆదర్శవంతమైన పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రంపచోడవరంలో 24,25,26

# ముడు రోజుల ఆదివాసి రేలా ఉత్సవాలు

**వరరామచంద్రపురం, మే 07(ప్రజా ప్రతిభ ):**

వి ఆర్ పురం మండలంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం పెద్దమట్ట పల్లి లో జరిగింది ఈ సమావేశానికి మండల అధ్యక్షులు కారం సుందరయ్య వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పులి సంతోష్ మాట్లాడుతూ మే 24,25,26 తేదీన రంపచోడవరం కేంద్రంలో భారీ ఎత్తున జరగబోయే ఆదివాసి రేలా ఉత్సవాలు అత్యధిక ఆదివాసి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ ఉత్సవాల్లో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు నేటి సమాజానికి కనబడే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు మే 24న మొదటి రోజు భారీ ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తూ సభ కూడా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సభకి ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము అలాగే రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి అమరవీరులు కారం తమన్న దొర కొమరం భీమ్ బిర్సా ముండా విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మన సంస్కృతిని కాపాడుకుందాం, మన హక్కుల కోసం పోరాదుదుదాం అని పిలుపు ఇచ్చారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆదివాసీ నాయకులు సున్నం రాజులు కారం లక్ష్మి గొర్రె రాజు కారం సత్తిబాబు పండా వెంకటేష్ ముసురు రాజశ్వరి కారం కనకమహాలక్ష్మి పొడియం శ్రీరామమూర్తి కాంతారావు తదితరులు పాల్గొన్నారు



# ప్రాణాలు పోయాకే స్పందిస్తారా.?

### - లబ్బర్తిలో గృహాలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు..
### - విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**రాజవొమ్మంగి మే7 ప్రజాప్రతిభ న్యూస్**

రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో గృహాల పైకప్పులకు ఆనుకొని ప్రమాదకరంగా వేలాడుతున్న 33/11 కెవి విద్యుత్ వైర్లు గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళన కలిగిస్తున్నాయి. ప్రాణహాని పొంచి ఉందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. గతంలో ఇదే సమస్య కారణంగా పలువురికి గాయాలు కాగా, ఒకరు ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగినప్పటికీ అధికారుల్లో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్లాబ్ ఇళ్లకు, పూరిళ్లకు తాకే స్థాయిలో విద్యుత్ వైర్లు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. పూరిళ్లు కాలిపోవడం, కరెంట్ షాక్ ఘటనలు జరిగినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. సమస్య పరిష్కారం చేయాల్సింది పోయి సొంత డబ్బులతో వైర్లు మార్చుకోండి అని అధికారులు చెప్పడం మరింత దారుణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలకు పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే శిరీష స్పందించి గృహాల మీదుగా వెళ్లే విద్యుత్ లైన్లను వెంటనే మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా, ముందే మేల్కొని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి “వన్ మంత్-వన్ విలేజ్- ఫోర్ విజిట్స్”

### - తహసీల్దార్ వై సరస్వతి, ఎంపీడీఓ ఇమ్మానుయేలు






**వరరామచంద్రపురం, మే 07(ప్రజా ప్రతిభ ):**

వీర పాపన్న కుంట గ్రామంలో ప్రభుత్వం ఒక నెల ఒక గ్రామం గ్రామసభకు మండల తాసిల్దార్ వై సరస్వతి ఎంపీడీవో ఇమ్మానుయేలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ గ్రామ సభలో నాలుగు దఫాలుగా గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు ఈ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామ సభలో గ్రామస్తులు అనేక సమస్యలు ఏకరు పెట్టారుములకనపల్లి నుండి వీరపాపన కుంట గ్రామం వరకు రహదారి వీరపాపనుకుంట గ్రామంలో వాటర్ ట్యాంకు నిర్మాణము గ్రామంలో విద్యుత్ స్తంభాలు వేసి వీధి లైట్లు ఏర్పాటు అంగన్వాడీ బిల్డింగు నిర్మాణం చేపట్టాలని గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని గ్రామంలోమరమ్మతులకు గురైన చేతి పంపులు బాగు చేసి సురక్షిత నీటిని వినియోగంలోకి తేవాలని వృద్ధాప్య వితంతు పెన్షన్లు మంజూరు కొత్త కార్డులు మంజూరు చేయాలని గ్రామంలో అంతర్గత వీధి రోడ్లు నిర్మించాలని పంటసాగుకు సంబంధించి చెరువు నిర్మాణం ఆయకట్టు స్థిరీకరణ జరిగేలా చూడాలని వివిధ రెవెన్యూ సమస్యలను గ్రామములో గ్రామస్తులు గ్రామ సభలో తాసిల్దార్ కు విన్నవించారు. దీనిపై ఆమె మూడు దపాలుగా జరగనున్న గ్రామ సభల తదుపరి ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించి గిరిజన సమస్యలు గ్రామా సమస్యలు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వివిధ శాఖలలో వచ్చినటువంటి సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఇమాన్యువేల్,తాసిల్దార్ వై సరస్వతి ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవలం మారయ్య ఎల్ ఐ బాపూజీ డిఆర్ఓ కోడి రాజేశ్వరి ఆర్డబ్ల్యూఎస్ జై సాయిరాం వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది రెవిన్యూ శాఖ సిబ్బంది సిపిఎం జిల్లా నాయకులు సోయం చినబాబు గ్రామ నాయకులు సోయం భద్రయ్య తదితరులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి

### - ఆదివాసీ ప్రాంతంలో ఉపాధి కూలీలకు ముఖ హాజరు రద్దు చేయాలి
### - బకాయి పడ్డ రూ.60 కోట్లు విడుదల చేయాలి
### - ఆదివాసీ గిరిజన సంఘం

**పాడేరు, మే 7 ( ప్రజా ప్రతిభ ):**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని సవరణచేసి విబిజీ రామ్ జీ పథకం కింద మార్పులు చేయటం వల్ల ఆదివాసీల, ఇతరపేద ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. తక్షణమే ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చెయ్యాలని 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన బకాయి నిధులు విడుదల చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీ 11 మండలాల్లో 1,70,647 జాబ్ కార్డులు, సుమారు 3,34,378 మంది కూలీలు వున్నారని కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని సవరణ చేయడం వలన ఆదివాసీ ప్రాంతంలో ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి కావడంతో సిగ్నల్ సక్రమంగా లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెండు పూటల ఫొటోలు తప్పనిసరి కావడంతో ఉపాధి కూలీలు ఆగచాట్లకు గురవుతున్నారని కొన్ని ప్రాంతాల్లో ముఖ ఆధారిత హాజరు నమోదుకాక పోవడం వలన ఉపాధి పనులకు ఆదివాసీలు దూరమవుతున్నారని కేంద్ర ప్రభుత్వం గతంలో 90% నిధులు ఇచ్చేది. ప్రస్తుతం 60% మాత్రమే ఇవ్వనుందని దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారం పడి ఉపాధిహామీ చట్టంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేంద్ర ప్రభుత్వమే 90% నిధులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం కాకుండా చూడాలని ఉపాధి హామీ చట్టం సవరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్రంలో ఉపాధి హామీ వల్ల భారం పడతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ రాష్ట్ర మభ్యపెట్టి మసిపూసి మారేడు కాయ చేసి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు 11 మండలాల పరిధిల్లో 2025 -2026 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ వివిధ పనులు చేసినా ఉపాధి కూలీలకు రావాల్సిన బకాయి 60 కోట్ల, 95 లక్షల 28వేల 213 రూపాయలు కూలీలకు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బకాయి పడ్డ ఉపాధి హామీ కూలీ డబ్బులు విడుదల చేయాలని, ప్రస్తుతం జరుగుతున్నా ఉపాధిహామీ పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత ఎక్కువ వుండటం వలన టెంట్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని పనిపరికరాలు పార, గునపం, తట్టాలు కూలీలు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్. జిల్లా కోశాధికారి కొర్రా నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జి బుజ్జిబాబు, దేవా పాల్గొన్నారు.



# ఎరువుల సరఫరాలో ఏపీ ఏఐఎంఎస్ యాప్ అత్యంత కీలకం

### - ఏడి సుమంత, ఎలమంచిలి మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు






**అనకాపల్లి జిల్లా బ్యూరో/ఎలమంచిలి (జర్నలిస్ట్ నాగేశ్వరావు) ప్రజా ప్రతిభ మే 7:**

ఎరువుల ఇంటిగ్రేషన్ సరఫరా లో ఏ ఏ ఎం ఎస్ యాప్ అత్యంత కీలకమని వ్యవసాయ సహాయ సంచాలకులు సుమంత్, ఎలమంచిలి మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఏడీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కరప సీజన్ పంటల సరళని బట్టి రైతుల యొక్క ఆధార్ నెంబర్ నమోదు చేసిన తర్వాత గతంలో నమోదు చేసిన పంటను బట్టి విస్తీర్ణం బట్టి ఎరువులు విక్రయాలు యాప్ ద్వారా జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు యాప్ మీద ఆర్ఎస్కే సిబ్బందికి అవగాహన కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టడమే కాకుండా తద్వారా రాబోయే సీజన్లో చిన్న సన్నకారు రైతులను పెద్ద రైతులకు యూరియా విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఆర్ఎస్కే సిబ్బంది మీద ఉందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులు సుమంత మాట్లాడుతూ ఎరువులు యాప్ గ్రామస్థాయిలో ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకునే విధంగా ఉండాలని లేకపోతే ఆర్ ఎస్ కే సిబ్బంది మీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అచ్చుతాపురం వ్యవసాయాధికారి శంకర్ గోవింద్ , ఎస్ రాయవరం ఎలమంచిలి రాంబిల్లి అచ్చుతాపురం ఆర్ ఎస్ కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లా పాడేరులో నిర్వహించే “పేసా” గ్రామసభల అవగాహన సదస్సుకు హాజరు కావాలి

### జీకే వీధి మండల పేసా నాయకులు బలరాం, చంటిబాబు, పిలుపు



**గూడెం కొత్తవీధి,మే 7: ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ కేంద్రంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పేసా గ్రామసభల అవగాహన సదస్సుకు గూడెం కొత్తవీధి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు చెందిన పేసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని మండల పేసా అధ్యక్షులు కొర్ర బలరాం, ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు కోరారు.పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పంచాయతీ (షెడ్యూల్ ఏరియాస్‌కు విస్తరణ) చట్టం--1996 (పేసా చట్టం) అమలు, గ్రామసభల అధికారాలు, స్థానిక పరిపాలనలో గ్రామసభల పాత్రపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవల ఎన్నికైన పేసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు చట్టపరమైన అంశాలు, గ్రామసభల విధులు, బాధ్యతలు మరియు అధికారాలపై సమగ్రంగా వివరించనున్నారని పేర్కొన్నారు. పేసా గ్రామ కమిటీల విధి విధానాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రహదారులు ప్రాణాంతకం కాకుండా మారుమూల ప్రాంతాలలో

### విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
### గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ కుమార్

**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మే 7 ప్రజా ప్రతిభ**



అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రహదారి ప్రయాణం ప్రాణాంతకం కాకుండా సురక్షిత ప్రయాణం చేసే విధంగా పలు మారుమూల గ్రామాలలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ తెలిపారు గూడెం కొత్త వీధి మండలంలోని అగ్రహారం వాడమామిడి ఎర్రగడ్డ నక్కల మెట్ట వంటి మారుమూల గ్రామాలలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రధానంగా మహిళలపై జరుగుతున్న హింస వాటి పరిష్కారాలు సైబర్ క్రైమ్ గంజాయి పెంపకం వలన కలిగే నష్టాలు వంటి విషయాలను పూర్తిస్థాయిలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు ఇటీవల కాలంలో పలు ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలలో పలువురు మృతి చెందిన సంఘటనలను గిరిజనులకు వివరించి సురక్షిత ప్రయాణం సుఖము సుఖమయమని తెలియజేస్తూ అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా

## ముఖ్యమంత్రికి "మోదకొండమ్మ"

### తల్లి ఉత్సవాల ఆహ్వానం



అల్లూరి జిల్లా బ్యూరో మే 7 ప్రజా ప్రతిభ

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అత్యంత వైభవంగా జరిగే శ్రీ మోదకొండమ్మ తల్లి ఉత్సవాలకు రావాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లను గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి ఆహ్వానించారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో మూడు రోజుల పాటు ఈ వేడుకలు రాష్ట్ర పండుగగా జరగనున్నాయి. ఈ సందర్భంగా అమరావతిలో ముఖ్యమంత్రిని, మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకముగా కలిసిన ప్రతినిధి బృందం వారికి ఆహ్వాన పత్రికలను అందజేసారు.ంత్రి సంధ్యారాణితో పాటు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి నిశంతి ఈ భేటీలో పాల్గొన్నారు.?సంస్కృతికి పెద్దపీట: గిరిజన ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం మోదకొండమ్మ తల్లి పండుగ విశిష్టతను, గిరిజన సంస్కృతీ సంప్రదాయాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.?ప్రభుత్వ పర్యవేక్షణ: రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఈ ఉత్సవాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు.
?గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు విచ్చేసి, గిరిజన ప్రజలను ఆశీర్వదించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి కూడా ఈ ఆహ్వానంపై సానుకూలంగా స్పందిస్తూ, పండుగ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## కూలిపోయే ప్రమాదపు అంచుల్లో బ్రిడ్జి

### అధికారులు వెంటనే స్పందించి

### మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్

### మూల్ నివాసీ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్జ. వైకుమార్.



అల్లూరి జిల్లా బ్యూరో మే 7 ప్రజా ప్రతిభ

లింగేటి పంచాయతీ మగ్గంవీది గ్రామ సమీపంలో ఉన్న కల్వర్ట్ రోజురోజుకు శిధిలావస్థకు చేరి పూర్తిగా కూలిపోయే స్థితికి చేరినప్పటికీ అధికారులు మాత్రం తెలిసి తెలియనట్టు నటించడం చాలా దుర్మార్గం. అనేక సందర్భాల్లో పదుల సంఖ్యలో యాక్సిడెంట్లు జరుగుతున్న అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేను పరిస్థితి, స్థానిక గ్రామస్తులు అనేక సందర్భాల్లో తెలియపరిచిన ఏ రాజకీయ నాయకుడు గాని ఏ అధికారి గాని పట్టించుకునే పాపనుకోలేదు, మెయిన్ రోడ్ కావడంతో నిత్యం వాహనాలు రాకపోకలు జరుగుతున్నప్పుడు ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి, ఆ ప్రాంతాంలో బీటీ రోడ్లు అవుతుండడంతో పెద్ద పెద్ద లార్లు( టిప్పర్స్ )నిత్యం తిరగడం వలన బ్రిడ్జి లోపల అంతా గుల్లగా మారి ప్రమాద స్థాయి తీవ్రమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ప్రాణ నష్టం జరగకముందే అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేసి గ్రామస్తులకు వాహనదారులకు ఊరట కల్పించాలని కోరుతూ ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామస్తులైన బొంజుబాబు, చిన్నారావు, రమేష్ నాయుడు, ప్రవీణ్ కుమార్, రవికుమార్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం

### మండల తాసిల్దార్ అన్నాజీ రావు



అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మే 7 ప్రజా ప్రతిభ

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ గ్రామం లో "ఒక నెల–ఒక గ్రామం–4 సందర్శనలు" కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇందులో రింతాడ గ్రామం నుంచి 2 దరఖాస్తు లు స్వీకరించబడ్డాయి,వీటిని పరిశీలించి రానున్న 3 వారాలలో పరిష్కరించడం జరుగుతుంది, మరలా వచ్చే గురువారం నాడు ఆ గ్రామం సంధిర్శించినప్పుడు ఇచ్చే వినతులు కూడా స్వీకరించి పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, రీ సర్వే డి టి ఆర్ఐ , మండల సర్వేయర్, వీఆర్వో విలేజ్ సర్వేయర్ పాల్గొనడం జరిగింది

## ఆదివాసీ హక్కుల రక్షణకు

## యువత ఉద్యమంలోకి రావాలి



పాడేరు, మే 7 ( ప్రజా ప్రతిభ):
అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి, అమరవీరుడైన చరిత్రాత్మక ఉద్యమం ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పి. అప్పల నరస అన్నారు. అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా, పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయం లో జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మాట్లాడుతూ "అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీ యువత ముందుకు రావాలి. గిరిజన భూములు, అడవులు, వన్యప్రాణులు, సహజ వనరులు కాపాడటం కోసం, గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను రక్షించడం కోసం యువత ఉద్యమంలోకి రావాలి. అల్లూరి ఉద్యమం వలసవాద శక్తులకు వ్యతిరేకంగా జరిగినట్లే, నేటి కార్పొరేట్ దోపిడీ, ప్రభుత్వ అనాసక్తి, భూకబ్జాలకు వ్యతిరేకంగా మన ఉద్యమం కొనసాగుతోంది" అని పి. అప్పల నరస స్పష్టం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లో సుమారు 20వేల ఎకరాలు అటవీ భూమి ను కార్పొరేట్ కంపెనీ లకు అప్పగించడం పాలక వర్గాలు పోటీ పడుతున్నారని అన్నారు. నిరుద్యోగ సమస్య ను పరిస్కారం చుడానికి ప్రభుత్వం ముందు కు రావడం లేదు. ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారానే అభివృద్ధి సాధ్యమని తప్పుడు అభిప్రాయం వ్యక్తచేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం లో చిన్నతరహా కూటిరాపరిశ్రమలు ఏర్పాటు ద్వారా అనేకమంది కు జీవన ఉపాధి కల్పించవచ్చు. అంతేకాకుండ చంద్రబాబు ప్రభుత్వం ఆదివాసీ లకు ఇచ్చిన హామీ అమలు ద్వారానే ఆదివాసీ లకు నూరు శాతం ఉద్యోగ, ఉపాధి రిజర్వేషన్ కల్పించడం సాధ్యం అవుతుంది. కానీ ప్రభుత్వం హామీలో చిత్తశుద్ధి లేక అనేకమంది నిరుద్యోగులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారాని విమర్శించారు. యువత మత్తు కు బానిసలుగా మరువద్దని, గంజాయి లాంటి మహమ్మారిని తరిమికొట్టాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు ఆదివాసీలను ఆయుధాలతో పోరాడమని ప్రేరేపించినట్లే, నేటి యువత హక్కుల ఉద్యమంలో చట్టపరమైన, లాంఛనపరమైన, సామాజిక మార్పు దిశగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ గిరిజన సంఘం ఈ వర్ధంతి సందర్భంగా అన్ని జిల్లాల్లోని గిరిజన యువతను ఉద్యమంలో భాగస్వాములు కావాలని, అల్లూరి స్ఫూర్తిని ఆచరణలో ప్రదర్శించాలని వేడుకొంది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఎస్. ధర్మన్న పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు కె. నర్సయ్య, బుజ్జిబాబు,వీ. దాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం కొత్త వీధి మండలంలో అల్లూరికి ఘన నివాళి

### జనసేన నేత గొర్లె వీర వెంకట్

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మే 7 ప్రజా ప్రతిభ

స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, మన్యం ప్రజల ధీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ ఆధ్వర్యం వహించగా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, జీకే వీధి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, గూడెం కొత్త వీధి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్, జీకే వీధి పంచాయతీ అధ్యక్షులు గడుతూరి పరమేశ్వరరావు, నరసింహారావు, తాడి రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో అల్లూరి సీతారామ రాజు చేసిన త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. బ్రిటిష్ వారి అన్యాయ పాలనకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలను ఐక్యం చేసి, మన్యం ప్రాంతంలో అజేయ పోరాటం సాగించిన మహా వీరుడు అల్లూరి సీతారామ రాజు అని అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి, ప్రజల కోసం చేసిన త్యాగం ఈ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అడవుల్లో గిరిజన ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, బ్రిటిష్ సైన్యానికి ఎదురొడ్డి నిలిచి, వారి గుండెల్లో భయాన్ని నింపిన యోధుడు అల్లూరి సీతారామ రాజు అని అన్నారు. స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం కేవలం ఒక ఉద్యమం మాత్రమే కాకుండా, భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నత అధ్యాయమని తెలిపారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిగా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు.మన్యం ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన అల్లూరి సీతారామ రాజు ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, ఆయన చూపిన ధైర్యం, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని నాయకులు అన్నారు. దేశం, సమాజం కోసం నిస్వార్థంగా సేవ చేయాలనే భావనను ఆయన జీవితం మనకు నేర్పుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని అల్లూరి సీతారామ రాజు కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం మొత్తం దేశభక్తి నినాదాలతో మారుమోగింది.



## జిల్లాలో ఇంటింటికీ రక్షిత మంచినీరు

## 2028 నాటికి 'హర్ ఘర్ జల్' లక్ష్యాన్ని పూర్తి చేయాలి


### - జిల్లా నీరు, పారిశుధ్య మిషన్ కమిటీ తో సమీక్ష సమావేశం.

### -జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ.




ఏ ఎస్ ఆర్ జిల్లా బ్యూరో (పాడేరు) మే : 7 ప్రజా ప్రతిభ

జిల్లాలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా 'జల్ జీవన్ మిషన్' పనులను వేగవంతం చేసి 2028 నాటికి 'హర్ ఘర్ జల్' లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా నీరు మరియు పారిశుధ్య మిషన్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ??జల్ జీవన్ మిషన్ పనుల వేగవంతం చేయాలని,పెండింగ్‌లో ఉన్న మంచినీటి పథకాల పనులను తక్షణమే పూర్తి చేయాలని, పనుల పురోగతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.?అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించి జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యన్ని వినియోగంలో తీసుకురావాలని, అంగన్వాడి సెంటర్ లో ఉన్న మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.? విద్యుత్ శాఖ మంచినీటి పథకాలకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు, అందుకు కావలసిన డిమాండ్ అప్రూవల్స్ ఎటువంటి ఆలస్యం లేకుండా మంజూరు




చేయాలని సూచించారు.?ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన పైపులైన్ల నిర్మాణం కోసం రోడ్ కటింగ్ అనుమతులు త్వరగా ఇస్తూనే, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణ చేపట్టాలని వాటికోసం సకల సమన్వయం చేసుకోవాలని తెలిపారు.?అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతాల్లో చేపట్టే పనులకు ముందస్తుగానే క్లియరెన్స్ పొందాలని, ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే అందుకు సంబంధించిన అధికారులకు తెలియజేసి వాటిపై క్లియరెన్స్ తీసుకోవాలని సూచించారు.?పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎం.పి.డి.ఓలు, పంచాయతీ అధికారులు స్వచ్ఛ భారత్ మిషన్ కింద సామాజిక మరుగుదొడ్లు మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.?నిర్వహణ, పర్యవేక్షణ, గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వహణ కోసం హ్యాండ్ పంప్ మెకానిక్‌లు, ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయి పురోగతిపై జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా మిగిలిపోయి ఉన్న వాటిపై క్రొత్త ప్రతిపాదనలను మండల అధికారుల ద్వారా సంబంధిత శాఖలకు నివేదికలను పంపించాలని తెలిపారు.
?ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, విద్యుత్, అటవీ, రహదారులు, భవనాల శాఖ అధికారులు, అన్ని మండలాల ఎం.పి.డి.ఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రింతాడలో ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం

### మండల తాసిల్దార్ అన్నాజీ రావు



అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మే 7 ప్రజా ప్రతిభ

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ గ్రామం లో "ఒక నెల–ఒక గ్రామం–4 సందర్శనలు" కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇందులో రింతాడ గ్రామం నుంచి 2 దరఖాస్తు లు స్వీకరించబడ్డాయి,వీటిని పరిశీలించి రానున్న 3 వారాలలో పరిష్కరించడం జరుగుతుంది, మరలా వచ్చే గురువారం నాడు ఆ గ్రామం సంధిర్శించినప్పుడు ఇచ్చే వినతులు కూడా స్వీకరించి పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, రీ సర్వే డి టి ఆర్ఐ , మండల సర్వేయర్, వీఆర్వో విలేజ్ సర్వేయర్ పాల్గొనడం జరిగింది

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts


# తిరుపతి బస్సు సర్వీసులు పెంచాలి

## రాత్రి వేళల్లో డిపోకి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

## ఆర్టీసీ డిపో మేనేజర్ కు సీపీఐ నాయకుల వినతి

**నెల్లూరు బ్యూరో మే 07(గూడూరు) (ప్రజా ప్రతిభ):**



గూడూరు నుండి తిరుపతి తిరుమల పుణ్య క్షేత్రానికి బస్సు సర్వీసులను పెంచాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ కరోనాకు ముందు తిరుపతి, తిరుమలకు 15 బస్సు సర్వీసులు గూడూరు డిపో నుండి రాకపోకలు సాగిస్తుండగా ప్రస్తుతం కేవలం రెండు బస్సులకే పరిమితమయ్యాయని తెలిపారు. వేసవి సెలవుల్లో బస్సు సర్వీసులను వెంటనే పెంచాలని కోరారు. అదేవిధంగా రాత్రి వేళల్లో బస్సులన్నీ గూడూరు బైపాస్ నుండి తిరుపతి, బెంగుళూరు, చెన్నై వైపు వెళుతున్నాయని, ఒక్క బస్సు కూడా గూడూరు పట్టణంలోకి రావడం లేదని, దీంతో ప్రయాణికులు రాత్రి వేళల్లో బైపాస్ లో దిగి గూడూరుకు రావాల్సి వస్తోందని, అదేవిధంగా రాత్రి 9 దాటితే నెల్లూరుకు వెళ్లాలన్నా బైపాస్ కు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రాత్రివేళల్లో బస్సులు గూడూరు బస్టాండు మీదుగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన డీఎం లక్ష్మీ మాట్లాడుతూ డిపోకు కొత్తగా రెండు బస్సులు మంజూరయ్యాయని, ఆ బస్సులను తిరుపతి మార్గంలో తిప్పుతామన్నారు. త్వరలోనే గూడూరు – తిరుపతికి పెయిడ్ బస్ సర్వీసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మి నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మీరా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్, దీవెన్ తదితరులు పాల్గొన్నారు.

# పేసా ప్రతినిధులకు 13న పాడేరులో అవగాహన సదస్సు

## జీకే వీధి ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు



**గూడెం కొత్తవీధి,మే 7: ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ కేంద్రంలో ఈ నెల 13న పేసా గ్రామసభల ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గూడెం కొత్తవీధి ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పేసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా ఇటీవల ఎన్నికైన ప్రతినిధులకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో జీకే వీధి, జి.మాడుగుల, చింతపల్లి, నాతవరం, కొయ్యూరు మండలాల ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. పేసా చట్టం అమలు, గ్రామసభల అధికారాలు, విధులు, స్థానిక పరిపాలనలో గ్రామసభల పాత్రపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. గూడెం కొత్తవీధి మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన ఎన్నికైన పేసా గ్రామసభల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

# వీధి దీపాలు లేక అంధకారంలో ఎగువగులూరు

**పుత్తూరు మే 7( ప్రజా ప్రతిభ)**



పుత్తూరు మండలం ఎగువగులూరు గ్రామంలో వీధి దీపాలు లేక అంధకారంలో బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నామని గురువారం బాధిత గ్రామస్తులు మీడియాకు వారి గోడును వినిపించారు. ఈ సందర్భంగా దళిత ,గిరిజన నాయకులు వై .నందయ్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామంలో వీధి దీపాలు లేక చీకటి మబ్బుల్లో గ్రామస్తులు జీవించాల్సి వస్తున్నదని, సమస్యను పరిష్కరించమని ఎవరిని అడిగినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తుండడంతో చెట్లు, పొదల నుండి విష పురుగులు యదేచ్ఛగా సంచరించడంతో ఎక్కడ కాటు వేస్తాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నామని తెలిపారు. ఇంటి నుండి బయటి రావాలన్నా భయంతో వణికిపోతున్నామని, ఈ ప్రాంతంలో దొంగలు, పిచ్చి కుక్కలు, వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వివరించారు. ఇళ్లల్లోకి దొంగలు వచ్చి పడిన గుర్తుపట్టలేని స్థితిలో ఉందన్నారు. అత్యవసర పరిస్థితిలో దుకాణాలకు ఇతరుల ఇంటికి వెళ్లాలన్న కారు చీకట్లో వీధి కుక్కలు మనుషులను తరుముకుంటున్నాయని తెలిపారు. తప్పని పరిస్థితుల్లో బయట వెళ్లాలంటే విధి లేక సెల్ఫోన్ లైట్లు ద్వారా వెళుతున్నామన్నారు. ఈ విషయంపై గురువారం పుత్తూరు రూరల్ మండలం ఎంపీడీవో కు వినతి పత్రం అందించడం జరిగింది అన్నారు. విషయాన్ని గమనించిన ఈవో పి ఆర్ డి బి.దేవిక స్పందించి ఎగువగులూరు గ్రామానికి తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామ్మూర్తి, నాగార్జున, మునుస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# 7 వ తెలుగు ప్రపంచ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు బ్యూరో మే 07(కోవూరు) (ప్రజా ప్రతిభ):**

చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో 7వ తెలుగు ప్రపంచ మహాసభలు జూన్ 6 ,7 తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీభూషణం , జాతీయ ప్రణాళిక అధికారి డా.టి. పార్థసారథి ఆధ్వర్యంలో ఈ సాహిత్య సభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలు గురించి ప్రపంచ తెలుగు మహాసభల సమన్వయకర్త పులి చెంచయ్య ఎమ్మెల్యే కి వివరించారు. రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో అంతరించి పోతున్న అన్నీ కళలకు జీవం పోస్తూ కవులను రచయితలను కళాకారులను ప్రోత్సహిస్తున్నామని చెంచయ్య తెలియజేశారు. ఇందుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతికవికి కళాకారులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసి శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్, పూలదండతో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. మరో సమన్వయ కర్త దుప్పటి రమేష్ మాట్లాడుతూ ఈ సదావకాశం నెల్లూరు జిల్లా నుంచి అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి దయాకర్ ,యాకశిరి లోక్ సాయి, మానికల జయలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

# కోట మండలం, గోవిందపల్లి పట్టపుపాలెం గ్రామంలో మత్స్యకారుల సభ

## సభలో పాల్గొన్న శాసన సభ్యులు మరియు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్.

## ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు అపూర్వ స్వాగతం.

## ప్రతి మత్స్యకారుడు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే సంకల్పం.

## మత్స్యకార సొసైటీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం.

## మత్స్యకారుల జీవనోపాధి కొరకు 31 లక్షల 49 వేల 200 విలువ గల బోట్లు, ఇంజన్లు అందజేత.

## తెలివికి, ధైర్యానికి మారుపేరు మత్యకారులు.







**నెల్లూరు బ్యూరో మే 07 (కోట)(ప్రజా ప్రతిభ):**

తెలివికి, ధైర్యానికి మారుపేరు మత్యకారులని, సముద్రంతో పోరాడి చేపలను వేటాడి సమాజానికి అందించే మత్స్యకారుల ధైర్యాన్ని, కృషిని శాసన సభ్యులు మరియురాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అభినందించారు. మత్స్యకారులుఎప్పటి నుంచో తమ ప్రభుత్వానికి అండగా ఉంటున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు.బుధవారం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద కోట మండలం, గోవిందపల్లి పట్టపు పాలెం గ్రామం నందు మత్స్యకారుల జీవనోపాధి కొరకు 31 లక్షల 49 వేల 200 విలువ గల బోట్లు, ఇంజన్లు మరియు వలలు ఎమ్మెల్యే అందించారు.ఎమ్మెల్యే కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మత్స్య కారులు ఘనంగా స్వాగతం పలికి గజ మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలంటే తమ ప్రభుత్వమని.. దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, బీసీల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మత్స్యకారుల భృతిని ?10,000 నుండి ?20,000 కు పెంచామన్నారు. గతంలో 9 మత్స్యకార గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, అందులో 47% రిజర్వేషన్లు మత్స్యకార బిడ్డలకే ఇచ్చామని గుర్తు చేశారు. డీజిల్ సబ్సిడీ, వలలు, పడవలు, ఐస్ బాక్స్ లు, మోపెడ్లపై సబ్సిడీలను అందిస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకం, విక్రయాల్లో మహిళలకు 60% సబ్సిడీ అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. చేపలు, రొయ్యలు వంటి ప్రోటీన్ ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ, ఉత్పత్తితో పాటు వినియోగాన్ని కూడా పెంచాలని పిలుపునిచ్చారు.మత్స్యకారులందరూ ఈ కూటమి ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు. తమ ప్రభుత్వానికి మత్స్యకార సామాజిక వర్గం అంటే ఎంతో ఇష్టమని, స్వాతంత్ర్యం వచ్చిన 35 ఏళ్ల వరకు మత్స్యకారులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, కానీ దివంగత స్వర్గీయ ముఖ్యమంత్రి యన్.టి రామారావు నుండి వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందని గుర్తుచేశారు. గత 44 ఏళ్లుగా కష్ట సుఖాల్లో మత్స్యకారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వెన్నంటి ఉంటున్నారని పేర్కొన్నారు. మత్స్యకార గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత తమదేనని, ఈ విషయాలను నేటి యువతకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘ తీరప్రాంతం ఉందని, మన రాష్ట్ర ప్రజలు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తమ కష్టార్జితంతో అభివృద్ధి సాధిస్తూ రాష్ట్రాన్ని గర్వపడేలాచేస్తున్నారని అభినందించారు.మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసిందని, కేంద్ర నిధులను దారి మళ్లించి, కనీసం డీజిల్ సబ్సిడీ, ప్రమాద బీమా వంటివి కూడా సరిగ్గా అందించలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న నష్ట పరిహారాలను విడుదల చేశామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగాలని, ఆక్వా రంగంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండేలా అందరం కలిసి పని చేయాలన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే ఆర్థికంగా బలోపేతం కాగలమని ఎమ్మెల్యే తెలియజేశారు.వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 240 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. మత్స్యకారులకు, ఆక్వా కల్చర్ రైతులకు వలలు, ఐస్ బాక్సులు, బోట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ప్రధాన మంత్రి మత్య సంపద యోజన (పి ఎం ఎం ఎస్ వై) పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలతో మేలు చేకూరుస్తున్నామన్నారు.ప్రధానమంత్రి మత్స్యకార సంపద యోజన పథకం కింద 29 మందికి 24 లక్షల 15 వేల 700 రూపాయల విలువ చేసే డీజిల్ ఇంజన్లు 5 మందికి 3 లక్షల్స్ 33 వేల 500 విలువ చేసే వలలు మరియు 4 లక్షలు విలువ చేసే బోట్లు అందిస్తున్నామని తెలిపారు.మత్స్యకారుల అభివృద్ధి కొరకు ఆలోచన చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. పంచాయతీ నందు 252 మందికి మత్స్యకార భరోసా కింద 20 వేలు లెక్కన అందించాం.మేము అధికారంలోకి వచ్చిన ఈ 2 సంవత్సరాలలో 4 మందికి 4 లక్షల 52 వేల రూపాయలు సి ఎం ఆర్ ఎఫ్ అందించాం.తల్లికి వందనం 596 మందికి 77 లక్షల 48 వేలు అందించామని తెలిపారు.అన్నదాత సుఖీభవ 201 మందికి అందించాం,ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 24 మందికి అందించాం.దీపం పథకం కింద 852 మందికి సిలిండర్లు అందిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయ జయ రావు, ఎం పి డి వో దిలీప్ కుమార్, ఎం ఈ వో దార మస్తానయ్య, ఎస్సై పవన్ కుమార్ మరియు టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయుకులు చిల్లకూరు దశరద రామిరెడ్డి, దువ్వూరు రామలింగారెడ్డి, మద్దాలి సర్వో త్తమ రెడ్డి, షేక్ జలిల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి,పలగాటిజితేంద్ర రెడ్డి, పాదార్తి కోటేశ్వరరెడ్డి, మీజూరు మల్లికార్జున రావు, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, కృష్ణయ్య,తిరుమూరు మురళి,జరుగుమల్లి కోటేశ్వరరావు, చల్ల సురేష్,ఇన్నమాల అనుక్, వాటంబేటీ చెంగలరావు, ఇంగీలాల రామయ్య,వాకాడు ఎ ఎం సి చైర్ పర్సన్ మర్రి ప్రమీల కోట ఎం పి టిసి లు దార సురేష్, షేక్ షంషుద్దీన్, షేక్ నౌషాద్, షేక్ నాయబ్,టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, మత్స్య కారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి అపర్ణను సత్కరించిన డాక్టర్ చెన్నయ్య



**నెల్లూరు బ్యూరో మే 07(కోవూరు) (ప్రజా ప్రతిభ):**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బకు చెందిన పల్లా సాయి అపర్ణ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 10వ తరగతిలో 594 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా గురువారం గుమ్మళ్ళ దిబ్బ లోని అపర్ణ అమ్మమ్మ చౌడం సుజాత స్వగృహం నందు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య సౌజన్యంతో సాయి అపర్ణ మొమెంటో, శాలువా, మాల, కిరీటం, 2016 నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా విద్యా రంగంలో అత్యుత్తమ భోధనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరూ విజయ డంఖా మోగించారని తెలిపారు. పినాకిని అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. అమ్మమ్మ ఆదరణతో సాయి అపర్ణ 594 మార్కులు సాధించి జిల్లాకు పేరు తెచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి అపర్ణ అమ్మమ్మ సుజాత, స్వప్న మాధురి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
శుక్రవారం
8 మే 2026

## గుడుపల్లి మండల
# సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న
### - జడ్పిటిసి కృష్ణమూర్తి



**గుడుపల్లి మే 07 ప్రజా ప్రతిభ:-**

మండల పరిధిలోని స్త్రీ శక్తీ భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న కృష్ణమూర్తి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్ష చేసి, అర్హులందరికీ ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల సేవలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.రైతుల సమస్యలు, పంటల నష్టాలు, సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని, పనులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు.గ్రామస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రజలతో సమన్వయం కలిగి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశం చివరలో ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల సమస్యలు మరియు పరిష్కారాలపై చర్చించారు. అధికారులు తమ శాఖల పనితీరుపై నివేదికలు సమర్పించగా, నాయకులు ప్రజల సమస్యలను ప్రస్తావించారు. సమావేశం లో ఎంపీపీ వరలక్ష్మి,ఎంపిడిఓ,ఎంపిటిసిలు పాల్గొన్నారు

# రోటరీ వెస్ట్ క్లబ్ అద్వర్యంలో
### దాతలు పీఎం రావు దంపతుల సహకారంతో హాకీ క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణి



నెల్లూరు బ్యూరో మే 07(గూడూరు) (ప్రజా ప్రతిభ):

క్లబ్ సీనియర్ సభ్యులు పి.ఎం రావు, డాక్టర్ శ్రీ లక్ష్మి దాత్రుత్వంతో 20 మంది హాకీ క్రీడాకారులకు పౌష్టికాహారం అందించినందుకు తమ క్లబ్ తరపున అభినందిస్తున్నామని రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.గూడూరులోని డీ.ఎస్.ఆర్ కమ్యూనిటీ హాలులో రోటరీ వెస్ట్ క్లబ్ అద్వర్యంలో దాతలు పీఎం రావు దంపతుల సహకారంతో హాకీ క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు.అలాగే భార్గవ్ అనే క్రీడాకారుడు ఆర్మీలో ఎంపిక కావడంతో పది వేల రూపాయలను పీఎం రావు దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాఘవ రెడ్డి,వాసు గౌడ్,సనత్ కుమార్ రెడ్డి,ధనుంజయ రెడ్డి,గిరిబాబు, సిద్దారెడ్డి, క్రిష్ణం రాజు,హరినాధ్ రెడ్డి,కోట క్రిష్ణ, నవీన్ జయకుమార్, ఎస్.ఎల్.ఎన్ బాబు,పాదర్తి ప్రసాద్, వాసు, కోదండ రామయ్య, క్రిష్ణారెడ్డి,లక్ష్మీనారాయణ, శ్రీనివాస రాజు,పల్లమాల హరనాధ్ రెడ్డి,బలరామి రెడ్డి, కోచ్ దీపు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను
# అభినందించిన ఎమ్మెల్సీ మేరీగ



**నెల్లూరు బ్యూరో మే 07(రాపూరు) (ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా రాపూరు మేజర్ పంచాయతీ హరిజనవాడలో ఇటీవల వైఎస్ఆర్సిపి పార్టీ క్యాడర్ విడుదల చేసిన మండల సోషల్ మీడియా ఎన్నికైనా కార్యకర్తలను నేరుగా కలిసి వారిని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మేరీగ మురళి మాట్లాడుతూ పార్టీ మీపై పెట్టుకున్న నమ్మకాన్ని , వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయా సాధన ను మీరే ప్రజల్లోకి మరింత చెరువుగా తీసుకెళ్లాలని ఇకపై రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మండల సెక్రెటరీ డి. వి రమణయ్య, బీట్ 1 కన్వీనర్ దమ్మాయి రమణయ్య, యూత్ ప్రెసిడెంట్ దాసరి మోషే, యూత్ వైస్ ప్రెసిడెంట్ దాసరి సైలెష్, సోషల్ మీడియా మనోజ్ కుమార్, అరుణ, వరలక్ష్మి, రేవురు ప్రశాంత్, దాసరి నరసింహులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంచి మార్కులు సాధించిన
# 10 వ తరగతి విద్యార్థులుకు ప్రోత్సాహక బహుమతులు

**నెల్లూరు బ్యూరో మే 07(గూడూరు) (ప్రజా ప్రతిభ):**

మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులతో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. గూడూరు పట్టణంలో డి ఆర్ డబ్ల్యు కళాశాలలో ఇటీవల పెడితేనా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గూడూరు నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో 550 కు పైగా మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సన్మానించి ట్యాబ్ లను అందజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని మంత్రి నారా లోకేష్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చేదిద్దడం వల్ల ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మంచి రుచికరంగా మధ్యాహ్నం భోజనం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఇంకా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్ ,ఎంఈఓ రవీంద్ర ,రవుఫ్,నాయకులు కిరణ్ కుమార్, శ్రీనివాసులు ,వెంకటేశ్వరరాజు ,బిల్లు



చెంచురామయ్య, రహీం ,మస్తాన్ నాయుడు ,రాజశేఖర్, భాస్కర్ రెడ్డి ,జలీల్ ,శివకుమార్,కిషోర్ నాయుడు ,మట్టం శ్రావణి ,భారతి ,తదితరులు పాల్గొన్నారు.

# 4 వార్డులో శ్రీ పోలేరమ్మ బొడ్డు రాయి,గవిడి రాళ్ల శంకుస్థాపన..

**వెంకటగిరి, మే 7(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణ పరిధిలోని 4వ వార్డు సాలి కాలనీలో శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర నిర్వహణకు సంబందించి శ్రీ వరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో గురువారం అమ్మవారి జాతర నిర్వహణ నూతన కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శ్రీ పోలేరమ్మ జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ చింత గింజల సురేష్, వైస్ చైర్మన్ బొమ్మిశెట్టి కరుణాకర్ ను ఎనుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరంశ్రీ పోలేరమ్మ తల్లి బొడ్డురాయి, గవిడి రాళ్ళ (సరిహద్దు రాళ్ళు) శంకుస్థాపన అమ్మవారి జాతర నిర్వహణకు, ఆహ్వానము కరపత్రాన్ని ఆవిష్కరించారు. సాలికాలనీలో నిర్వహించే ఈ మహోత్సవ కార్యక్రమానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరించాలని పేరుపేరునా పిలుపునిచ్చారు.

సాలి కాలనీలో శ్రీ పోలేరమ్మ బొడ్డురాయి, గవిడి రాళ్ళ (సరిహద్దు రాళ్ళు) శంకుస్థాపన కార్యక్రమం జరిగిన మండలం (41 రోజులు)కి తరువాత వచ్చే మొదటి బుధ, గురువారంలలో అంగ రంగ వైభవముగా ఏంతో ఘనంగా శక్తి స్వరూపిని " శ్రీ పోలేరమ్మ తల్లి జాతర కన్నుల పండుగా "జరుగుతుందని,కావున గ్రామ ప్రజలు, భక్తులు అందరు కూడా ఈ దైవ కార్యక్రమానికి



తమవంతుగా ధన, వస్తు రూపేన ఇచ్చి సహకరించవలసిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్సిలో రోగులకు మజ్జిగ,రొట్టెలు పంపిణీ






**ప్రత్తిపాడు/తుని, మే7 (ప్రజా ప్రతిభ):**

ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో సురాబత్తుల సత్యనారాయణ(చిన్న) కుమార్తె రాజీ నిహాన్సీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మజ్జిగ,రొట్టెలు గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకులు బోదిరెడ్డి గోపి హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు బుగతా శ్రీను,సామంతుల గోపి,అనంతరపు రాజు మీడియాతో మాట్లాడుతూ చిన్న కుమార్తె రాజి నిహాన్సీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు,మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రమేష్,సురాబత్తుల పెద్ద,కిలారి రామచంద్రరావు,కర్రోతు గాంధీ,కొనాల వెంకట రమణ,నిమ్మల వంశీ, సామంతుల రాంబాబు,వేల్పూరి సతీష్,దుద్దుపూడీ ఏసు,ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవన నిర్మాణ సంక్షేమబోర్డు ద్వారా పెళ్లి
## కానుక నిమిత్తం 20 వేలు రూపాయలు అందజేత



**గోకవరం ప మే0 7( ప్రజా ప్రతిభ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన గోగుల రవి కుమార్తె నాగమణి పెళ్లి కానుక నిమిత్తం 20 వేల రూపాయలు వారి యొక్క బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు వైయస్సార్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి జాలెం రాము తెలిపారు. ఈ సందర్భంగా జాలెం రాము, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు చేతులు మీదుగా పెళ్ళికానుక డబ్బులను అందజేయడం జరిగినది . ఈ సందర్భంగా జాలెం రాము మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఈ స్కీములను సద్వినియోగం చేసుకోగలరని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
# విద్యార్థుల నమోదు కార్యక్రమం



**ప్రత్తిపాడు/తుని, మే7 (ప్రజా ప్రతిభ) :**

ఏలేశ్వరం మండలంలో ఎర్రవరం,కొత్త ఎర్రవరం గ్రామాలలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే నమోదు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.కొత్త ఎర్రవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కన్నబాబు,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.నెహ్రూ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న విద్యా విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యార్థులకు లభిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరించారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తమ ప్రతిభను తెలియజేస్తూ బడి ఈడు కలిగిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మైరాల కనకారావు,ఆకుల నాని పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ విద్యా ప్రాధాన్యతను వివరించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్నామని,తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.అలాగే విద్యార్థుల నమోదు పరంగా ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.జ్యోతి,దేవదేవి,అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
2023--24 సం. వి ఓ ఏ ల ఇన్సెంటివ్ నిధులు బకాయి ఉన్న సంఘాలకు జమ చేయాలి.

# రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం
### - గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయాలి
### -గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మే 07,(ప్రజా ప్రతిభ).**

పెద్దారవీడు మండలం, ఓబులక్కపల్లి గ్రామంలో ఈరోజు ప్రభుత్వ అధికారుల సమక్షంలో నిర్వహిం చిన "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు"లి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతుల భూ సమస్యలు, ఆన్లైన్ నమోదు సమస్యలు, రెవెన్యూ సంబంధిత ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే స్పందించే విధంగా ఒక నెలలో నాలుగు సార్లు గ్రామాలకి వచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులకు న్యాయం జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపారెడ్డి**

**-గోవిందపల్లి పట్టుపుపాలెంలో ఘనంగా 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' లబ్ధిదారులకు పథకాల పంపిణీ.**

**భావేద్వేగానికి లోనైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి.**

నెల్లూరు బ్యూరో మే 07(కోట)(ప్రజా ప్రతిభ):

మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని, వారి అండదండలు ఉన్నప్పుడే సామాన్యులైనా ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కోట మండలం గోవిందపల్లి పట్టుపు పాలెంలో 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' పథకం కింద మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మత్స్యకారులకు వివిధ పథకాలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ప్రసంగిస్తూ మత్స్యకార సమాజంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. తాను ఈ రోజు ఒక నాయకుడిగా ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి మత్స్యకారులే ప్రధాన కారణమని, వారే తనను లీడర్‌ను చేశారని కృతజ్ఞతాపూర్వకంగా పేర్కొన్నారు. మత్స్యకారుల ఆశీస్సులు ఉంటే ఎవరైనా రాజకీయాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన కొనియాడారు.

?గూడూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం సుమారు రూ. 500 కోట్లతో నియోజకవర్గవ్యాప్తంగా భారీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా వాకాడు మండలంలో మత్స్యకారుల జీవనోపాధికి భరోసా ఇచ్చేలా రూ. 150 కోట్లతో ఒక ప్రతిష్టాత్మక భారీ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. అలాగే కొండూరు పాలెంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 2 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. 2006లో తాను సర్పంచ్‌గా ఉన్న సమయం నుండి సముద్ర తీరానికి రోడ్డు ఉండాలన్నది తన చిరకాల వాంఛ అని, నేడు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారంతో జెమిని కొత్తపాలెం వద్ద రూ. కోటి వ్యయంతో బీచ్ రోడ్డు నిర్మించి ఆ దశాబ్దాల కలను సాకారం చేసుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు.?గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో మత్స్యకారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పాపారెడ్డి విమర్శించారు. కేవలం రూ. 10 వేల ఆర్థిక సాయంతో మభ్యపెట్టడం మినహా, వారికి ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి మత్స్యకారులంటే ప్రత్యేక ప్రేమని, అందుకే వారి కోసం 'మత్స్య సంపద యోజన' వంటి పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజిన్ పాలనలో మత్స్యకారులకు పూర్తి అండదండలు లభిస్తాయని, రాబోయే రోజుల్లోనూ దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటమి విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

?ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్, ఎంఈఓ దార మస్తానయ్య, ఎస్సై పవన్ కుమార్, ఫిషరీస్ అధికారి నాయక్, టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, దువ్వూరు రామలింగారెడ్డి, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, పాదార్తి కోటేశ్వరరెడ్డి, మీజూరు మల్లికార్జున రావు, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, వాకాడు ఏఎంసీ చైర్ పర్సన్ మర్రి ప్రమీల, కోట ఎంపీటీసీలు దార సురేష్, షేక్ షంషుద్దీన్, షేక్ నౌషాద్, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.



# ఎం పి డి ఓ ఉపాధి హామీ పై హెచ్చరికలు
# పెడచెవిన పెడుతున్న ఉపాధి సిబ్బంది

**ఉపాధి పై పి డి శివ ప్రసాద్**

**సైదాపురం మండలం పై ప్రత్యేక దృష్టి.**




నెల్లూరు బ్యూరో మే 07(సైదాపురం) (ప్రజా ప్రతిభ):

గతం నుండి ఉపాధి హామీ పనితీరు పై ఎం పి డి ఓ ఎం వి రామ్మోహన్ రెడ్డి హెచ్చరికలు ను ఉపాధి సిబ్బంది పెడచెవిన పెడుతున్నారు.డ్వామా పి డి శివ ప్రసాద్ సమావేశం సైదాపురం ఉపాధి హామీ కార్యాలయం లో జరుగుతుంటే ఆ సమాచారం మీటింగ్ ను మీడియాకు సమాచారం ఇవ్వ లేదంటే లొసుగులు బయటకు రాకుండా జాగ్రత్త పడుతూ న్నారు. కూలీలు పెరగడం లేదని పి డి వచ్చారని సమాచారం.అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టా యంటే ఉపాధి ఎన్ని లొసుగు లు ఉన్నాయోనని చర్చ జరుగుతోంది.ఉపాధి లో మాత్రం క్షేత్ర స్థాయి లో దోపిడీ ఆగటం లేదని ప్రజలు శ్రామికులు మండి పడుతున్నారు. సైదాపురం లో ఉపాధి హామీ పథకం లో బిటి వర్క్ ను తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ లో ఒక వైపు లొసుగులు ఉన్నప్పటికీ ఎం పి డి ఓ ఎం వి రామ్మోహన్ రెడ్డి గట్టి హెచ్చరికలు జారీ చేసిన కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు న్నాయి. పిడి సైదాపురం మండలం ప్రత్యేక శ్రద్ధ చూపడం తో టెంట్ లు వేసి ఓవారెస్ ప్యాకెట్ లను శ్రామికులకు అందించే ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా జరుగుతున్న
# శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం

వాకాడు మే 7 ప్రజా ప్రతిభ

తిరుపతి జిల్లా వాకాడు. మండల పరిధిలోని కల్లూరు కొత్తపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోవిగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవం ఈరోజు అత్యంత వైభవంగా ,వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రారంభమైనది. ఆలయ నిర్మాణానికి కర్త,కర్మ ,క్రియ వ్యవహరిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడు ,టిడిపి నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి కంకణదారుడై ఆయన స్వీయ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. గణపతి పూజ ,రక్షాబంధన, ఆరాధన, యాగశాల ప్రవేశం, వాస్తు హోమం తదితర పూజల అనంతరం నూతన విగ్రహములకు వివిధ పుష్పాలంకరణతో, మంగళ వైద్యములతో, బాణాసంచా ధ్వనుల నడుమ నూతన విగ్రహముల గ్రామోత్సవంఅత్యంత వైభవముగా జరిగినది .ఈ గ్రామోత్సవం స్థానికులు భక్తి తో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ధాన్యము, నూతన వస్త్రములు స్వామికి సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.భక్తుల సౌకర్యార్థం దువ్వూరు జనార్ధన్ రెడ్డి స్వామి వారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.వాకాడు మండలం నుండే కాక ఇతర ప్రాంతాల నుండి వందలాదిమంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.సాయంత్రం విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నాయి.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా
# ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయం



నెల్లూరు బ్యూరో మే 07(కావలి)(ప్రజా ప్రతిభ):

ఎమ్మెల్యే కార్యాలయంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా దగదర్తి మండలం, ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన కోనపరెడ్డి వినయ్ కుమార్‌కు ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వినయ్ కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.డాక్టర్ల సూచనల మేరకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమవడంతో చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.4,03,268/-లను ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేసి అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను ఉలవపాళ్ల గ్రామ ప్రజలు అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో మండలంలో ఫస్ట్, డివిపిఆర్ లో ఫస్ట్,
# సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులను సన్మానించిన డివి పి ఆర్ పాఠశాల యాజమాన్యం






గోకవరం మే 07 (ప్రజా ప్రతిభ న్యూస్)

గోకవరం మండలం మల్లవరం గ్రామంలో డివిపిఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అబ్రహం పాల్ ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో గోకవరం మండలానికి ఫస్ట్ వచ్చిన 582/600 దండు రవి కిరణ్, అలాగే డివిపిఆర్ లో పాఠశాలలో ఫస్ట్ వచ్చిన పీత మాని అశ్విన్, సెకండ్ వచ్చిన కొమ్ముకూరి స్టీఫెన్ పాల్, పాఠశాల థర్డ్ వచ్చిన కాటు మళ్ళ నిరంజన్, అలాగే స్థానిక జడ్పీ హైస్కూల్ పాఠశాలలో ఫస్ట్ వచ్చిన కొఠారి వేణు శ్యామల, సెకండ్ వచ్చిన గుర్రం భాగ్యలక్ష్మి, పాఠశాల థర్డ్ వచ్చిన పడాల లీల ను వీళ్ళందరూ మల్లవరం విద్యార్థులు కనుక డివిపిఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అబ్రహం పాల్, ఉపాధ్యాయురాలు యాళ్ళ శారా సులోచన పాల్, మలవరం గ్రామ పూర్వ ఉపాధ్యాయ విద్యార్థులు, గ్రామ పెద్దలు సహకారంతో, తల్లిదండ్రుల సమక్షంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో విద్యార్థులను శాలువాలతో, పూల మాలలతో ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అబ్రహం పాల్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఇదే వరవడి ఇకముందు కూడా కొనసాగించి, ఉపాధ్యాయులు చెప్పే పాటలు శ్రద్ధగా విని, బాగుగా చదువుకుని భవిష్యత్తులో ఇంజనీర్లుగా, డాక్టర్లుగా స్థిరపడి మన గ్రామానికి, మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సన్మాన గ్రహీతలైన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మాకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పి, మమ్ములను ఎంతగానో ప్రోత్సహించడం వల్లనే ఈ ఘనత సాధించామని, మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి
# జయంతి మహోత్సవ వేడుకలు..

**మే 8నుండి మే 12 వరకు ప్రత్యేక పూజలు...**

వెంకటగిరి, మే7(ప్రజా ప్రతిభ ):

శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి మహోత్సవ వేడుకలు వెంకటగిరి పట్టణం పాతకోట లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు
మే 8శుక్రవారం నుండి మే 12 మంగళవారం వరకు ఘనంగా జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులందరూ ఈ ప్రత్యేక జయంతి మహోత్సవ వేడుకలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.



# సీఎండీ లే అవుట్ లో ఘనంగా
# అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

గోకవరం మే 07(ప్రజా ప్రతిభ న్యూస్)

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్దవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలోరామసేన సభ్యులు, సిబ్బంది,

బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారుఅల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు



# నత్త నడకన నడుస్తున్న పుష్కర పనులను వేగవంతం చేయండి

**- పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**







**గోకవరం మే 07(ప్రజా ప్రతిభ న్యూస్)**

తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మాణ పనులు పరిశీలన అనంతరం పాటంశెట్టి సూర్యచంద్ర మీడియాతో మాట్లాడుతూ పుష్కర పునర్నిర్మాణ పనులు నత్త నడకన నడవడం వల్ల ఈ సంవత్సరం కూడా పుష్కర సాగునీరు రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారని సూర్యచంద్ర తెలిపారు.మెగా ఇంజనీరింగ్ కంపెనీ ద్వారా 06-02-2026 తేదీన పని ప్రారంభించారని ఈ 90 రోజులలో 20 ప్రోక్లైనర్లు ,20 హైడ్రాలతో భూమిలో మూడు లైన్లలో ఉన్న 2100 పైపులు తీయాల్సి ఉండగా, రెండు ప్రోక్లైనర్ లు రెండు హైడ్రాలతో కేవలం 300 పైపులు మాత్రమే తీశారని ఎమ్మెల్యే గారు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని సూర్యచంద్ర తెలిపారు. జూలై మొదటి వారంలో రైతులకు ఈ పథకం ద్వారా 37 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలంటే మిగిలి ఉన్న సమయం 60 రోజులని, ఈ 60 రోజులలో చేయాల్సిన పనులు పంపు హౌస్ లో ఉన్న మొత్తం మోటర్లు, పంపులు కొత్తవి వేయటం, కొన్ని రిపేర్లు చేయుట,ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ కొత్త ట్రాన్స్ఫార్మర్లు కొత్త వైరింగ్ ఆధునీకరణ చేయుట,మూడున్నర కిలోమీటర్లు పొడవు ఉన్న మూడు పైపులైన్లలో ఉన్న 2100 సిమెంట్ పైపులు బయటకు తీయుట,మూడున్నర కిలోమీటర్లు రెండు పైపులైన్లకు ఇసుకతో లెవెలింగ్ చేయుట,మూడున్నర కిలోమీటర్లలో రెండు లైన్లలో వేయుటకు గాను 1400 ఎమ్మెస్ పైపులు హైదరాబాదు నుండి రప్పించి ప్రతి పైపునకు లోపల, బయట ఐరన్ మెష్ తో కూడిన సిమెంట్ కాంక్రీట్ పొర వేయడం, పైపులు భూమిలోకి దింపిన తర్వాత వెల్డింగ్ చేసి జాయింట్ కలుపుట,సాగు నీరు సక్రమంగా ప్రవహించుటకు గాను పూడుక, తుప్పలు, డొంకలతో నిండిపోయిన ప్రధాన కాలువ మరియు పిల్ల కాలువలు శుభ్రపరచుట మరియు పైపులైన్ల నుండి తీసిన 2100 పాత సిమెంట్ పైపులు వృధా కాకుండా జగ్గంపేట నియోజకవర్గంలో అనేక గ్రామాలలో రైతులకు రవాణా సౌకర్యం నిమిత్తం పంట కాలువలపై పైపు కల్వర్టులు నిర్మించుటకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, కలెక్టర్ గారికి, ఎంపీ,ఎమ్మెల్యే గార్లకు 21-01-2025 తేదీన రైతుల పక్షాన మేము రాసిన లేఖ ద్వారా... ప్రభుత్వ ఆదేశములు ×జణూ1/1648/2025 ఙఛ్వస 20-02-2025 ) ద్వారా రైతులకు తీసివేసిన 2100 పైపులు సరఫరా చేయుట వంటి అత్యవసర పనులు సకాలంలో పూర్తి చేసినప్పుడే ఈ పథకం పూర్తిస్థాయిలో రైతులకు ఉపయోగపడుతుందని నత్తనడకన జరుగుతున్న తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయట ద్వారా రైతన్నలకు సకాలంలో సాగునీరు ఇవ్వాలన్నదే మా ప్రధాన సంకల్పమని సూర్యచంద్ర తెలిపారు.గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు సమకూర్చిన 52 కోట్ల రూపాయలు నిధుల ద్వారా సకాలంలో పనులు జరిగి రైతన్నలకు సాగునీరు ఈ సంవత్సరం అందివ్వాలి అంటే శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు ప్రతి వారం పనుల పురోగతిపై సందర్శన మరియు అధికారులతో, కాంట్రాక్టర్లతో సకాలంలో సాగునీరు ఇవ్వటం కోసం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, రోజువారీ ప్రగతి తెలుసుకుని ఈ సంవత్సరం నీరు ఇచ్చే విధంగా యుద్ధ ప్రాతిపదికన తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మాణ పనులు జరిగే విధంగా తగిన బాధ్యతలు తీసుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు

## పరామర్శ, ఘన నివాళులు

**కొప్పోలు సుబ్బమ్మకు ఘన నివాళులు**



**వాకాడు మే 7 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా. వాకాడు: మండల పరిధిలోని దుగరాజ పట్నం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ కో ప్పోలు సురేష్ నానమ్మ కోపోలు సుబ్బమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే , ఈ నేపధ్యములో ఈరోజు దుగరాజ పట్నం కొత్తూరు గ్రామంలో స్వర్గీయ కొపోలు సుబ్బమ్మ ఉత్తర క్రియలు జరిగాయి. మండలానికి చెందిన పలువురు వివిధ పార్టీల నాయకులు, అధికారులు శ్రేయోభిలాషులు, ఉత్తర క్రియలకు హాజరై సురేష్ ను పరామర్శించి, స్వర్గీయ సుబ్బమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఉత్తర క్రియలు లో పాల్గొన్న ప్రముఖుల్లో టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి, బాబు, తదితరులు ఉన్నారు.

## కొపోలు సురేష్ కు పరామర్శల వెల్లువ



**వాకాడు మే 7 ప్రజా ప్రతిభ**


తిరుపతి జిల్లా వాకాడు: మండల పరిధిలోని దుగరాజపట్నం టిడిపి యువ నాయకుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ కొపోలు సురేష్ నానమ్మ కొపోలు సుబ్బమ్మ ఉత్తర క్రియలు ఈ దినం కావడంతో మండల పరిధిలోని పలువురు టిడిపి నాయకులు సురేష్ నుపరామర్శించారు. మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, చిన్న వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు బత్తిన ప్రమీల, మాజీ సర్పంచ్ నాగరాజు, తదితరులు సురేష్ ను పరామర్శించి ,దివంగత సుబ్బమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## 2023--24 సం. వి ఓ ఏ ల ఇన్సెంటివ్

## నిధులు బకాయి ఉన్న సంఘాలకు జమ చేయాలి

**- పిడికి వినతిపత్రం సమర్పించిన**

**మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ బత్తిన**



**గోకవరం మే 07( ప్రజా ప్రతిభ న్యూస్)**

మహిళా సంఘ సభ్యుల కొరకు పనిచేస్తున్న వి ఓ ఏ కు 2023-2024 సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన ఇన్సెంటివ్ అమౌంట్ ను పలు అవకతవకలు పాల్పడిన విఓఏ లకు అంద కుండా సంబంధించి సంఘాలకు జమా చేయాలని మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ణ తూర్పుగోదావరి జిల్లా డిఆర్డిఏ డ్వాక్రా పీడి నగేష్ ని రాజమహేంద్రవరం సమీపంలో బొమ్మూరు డిఆర్డిఏ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి గోకవరంలో ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోడ్డపాటి దాస్ ఆదేశాలతో 2023-2024 సం. సంబంధించి డ్వాక్రా వి ఓ ఏ లకు విడుదల చేసిన ఇన్సెంటివ్ ను డిఫాల్ట్ గ్రూపులుగా ఉన్న గ్రూపు ఖాతాలో జమ వెయ్యాలని తద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతూ మానవ హక్కుల ఫౌండేషన్ లెటర్ హెడ్ మీద పిడి అందించడం జరిగిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ణ కోరినట్లు తెలిపారు.

## రైతు గోసపై ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆగ్రహం

**- గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు**

**- ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్యే.**





**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మే 07,(ప్రజా ప్రతిభ).**

తాటిపత్రి చంద్రశేఖర్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యర్రగొండపాలెం మండలంలోని వై కొత్తపల్లి గ్రామంలో గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా రైతులతో కలిసి ఆయన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే చంద్రశేఖర్, రైతు కష్టానికి సరైన విలువ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎండలు, వర్షాలు తట్టుకుని కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంట పెట్టుబడులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, రైతుకు లాభం మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో రైతులకు పెద్దఎత్తున హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత వారి సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం కోసం వైసీపీ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అంగన్వాడీ చిన్నారుల

# 'స్కూల్ రెడీనెస్' మేళా

**- ఘనంగా గ్రాడ్యుయేషన్**

**- ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ**

**కే. వెంకటేశ్వర్లు, సిడిపిఓ సుధా మారుతి**






**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మే 7 (ప్రజా ప్రతిభ)**

పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాగంపల్లి సచివాలయం పరిధిలో గల 6 అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు పాఠశాల సంసిద్ధత స్కూల్ రెడీ నెస్ మేళా మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ సుభాషిని మరియు ఐటిసి ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకట్రావు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకకు నాగంపల్లి ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సిడిపిఓ సుధా మారుతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ, అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఎలిమెంటరీ పాఠశాలకు వెళ్లే పిల్లల వికాస స్థాయిని తల్లిదండ్రులకు వివరించడమే ఈ మేళా లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శారీరక, సామాజిక, మేధో, గణిత మరియు భాషా అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ స్టాళ్లలో కృత్యాలు చేయించి, వారి ప్రగతిని స్వయంగా గమనించారు. పిల్లలు ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఇంటి వద్ద తల్లులు వారికి ఎలా సహాయం చేయాలో అవగాహన కల్పించారు.ఐటిసి ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ, ఆటపాటల ద్వారా పిల్లలను పాఠశాలకు సిద్ధం చేయడంలో తల్లుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పిల్లల అభ్యసన స్థాయిని మెరుగుపరచడానికి ఇలాంటి మేళాలు ఎంతో దోహదపడతాయని ఆయన వివరించారు.అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు అతిథుల చేతుల మీదుగా 'విద్యారంభ సర్టిఫికెట్లు' అందజేశారు. సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు, వారి తల్లులు గ్రాడ్యుయేషన్ డే సెల్ఫీ పాయింట్ వద్ద ఆనందంగా ఫొటోలు దిగారు. తమ పిల్లలను ఇంత చక్కగా తీర్చిదిద్దిన అంగన్వాడీ టీచర్లకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ విజయదుర్గ, సూపర్వైజర్ సుభాషిని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చింతగుంటలో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

## - స్వచ్ఛ రథం'తో చెత్తకు బదులు నిత్యావసరాల పంపిణీ





మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు మే 07( ప్రజా ప్రతిభ)

మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం చింతగుంట గ్రామపంచాయతీనీ జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి పన్ను వసూలు, పారిశుధ్యం, స్వచ్ఛ రథం క్యాంపెయిన్, జల సురక్ష మిషన్ మరియు జల ధార-జల హారతి కార్యక్రమాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా ఇంటి పన్ను వసూలు పై అవగాహన కల్పిస్తూ, మే 1 నుండి 31వ తేదీ వరకు పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం కల్పిస్తున్న 5 శాతం రిబేట్ గురించి వివరించారు. దీంతో ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి, ఈ ఒక్కరోజే 17 అసెస్మెంట్‌లకు గాను ? 6,526 రూపాయల పన్ను చెల్లించారు.అనంతరం నిర్వహించిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా డీపీఓ స్వయంగా ఇంటింటికీ తిరిగి పొడి చెత్తను సేకరించారు. ప్రజల నుంచి సేకరించిన 17 కేజీల ప్లాస్టిక్ బాటిల్స్, 12 కేజీల పుస్తకాలు, 4 కేజీల ఐరన్, 17 కేజీల గాజు బాటిల్స్, 13 కేజీల అట్టముక్కలు, 4 కేజీల న్యూస్ పేపర్లు (మొత్తం 63 కేజీలు) వ్యర్థాలకు బదులుగా వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాన్ని 'జీరో వేస్ట్ విలేజ్'గా మార్చాలని పిలుపునిచ్చారు.చివరగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డీపీఓ మాట్లాడుతూ.. జనాభా గణన, స్వామిత్వ పథకం, ఎలక్షన్ వార్డు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ జి. శ్రీదేవి, పీడీఓ జె. వైష్ణవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో టెంట్ హౌస్ కార్మికుడి మృతి

## - లైటింగు వేస్తుండగా 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి విషాదం.

## - మార్కాపురంలో విషాద ఘటన.



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. టెంట్ హౌస్‌లో పనిచేస్తున్న యువకుడు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మార్కాపురంలోని కంభం రోడ్డులో శివాజీ నగర్‌లో నివాసముంటున్న తంగరాల శ్రీనివాసరెడ్డి టెంట్ హౌస్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం కంభం రోడ్డులోని ఎస్ఐసి ఆఫీసు పక్క వీధిలో గల ఓ ఇంటి వద్ద లైటింగు ఏర్పాటు చేసే పనులకు వెళ్లాడు. ఇంటి వద్ద ఎలక్ట్రిక్ లైటింగు వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.విద్యుత్ ప్రభావం తీవ్రంగా ఉండటంతో శ్రీనివాసరెడ్డి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతడిని రక్షించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిసింది. ఈ దృశ్యం చూసిన కుటుంబ సభ్యులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు.సమాచారం అందుకున్న స్థానికులు మృతదేహాన్ని మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనతో శివాజీ నగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యువకుడి మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. టెంట్ హౌస్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీనివాసరెడ్డి ఆకస్మిక మరణం స్థానికులను కలచివేసింది.స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం, ప్రమాదకరంగా వేలాడుతున్న హైటెన్షన్ వైర్ల వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్యలో ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ల విషయంలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు సమాచారం. శ్రీనివాసరెడ్డి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

# జంకే చెన్నారెడ్డి మృతికి నివాళులు,

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన అన్నా రాంబాబు, జంకే వెంకటరెడ్డి



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం మండలం వేములకోట గ్రామానికి చెందిన జంకే చెన్నారెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జంకే చెన్నారెడ్డి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకే వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి వేములకోట గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చెన్నారెడ్డి మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.గ్రామంలో పలువురితో ఆప్యాయ సంబంధాలు కలిగిన చెన్నారెడ్డి మృతి పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతితో గ్రామ ప్రజలు విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో పెద్దమనిషిగా గుర్తింపు పొందిన చెన్నారెడ్డి అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ చెన్నారెడ్డి మృతి బాధాకరమని అన్నారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి అందరి మన్ననలు పొందిన వ్యక్తిని కోల్పోవడం విచారకరమన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.జంకే వెంకటరెడ్డి మాట్లాడుతూ చెన్నారెడ్డి సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. కుటుంబానికి ఈ లోటు తీరనిదని పేర్కొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మృతదేహానికి నాయకులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చెన్నారెడ్డికి తుదివీడ్కోలు పలికారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వేములకోట గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# ఘనంగా చంద్రమౌళీశ్వర దేవాలయ నూతన జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం

## మహోత్సవంలో పాల్గొన్న అన్నా రాంబాబు.



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లో వెలసిన గంగా పార్వతి సమేత చంద్రమౌళీశ్వర దేవాలయంలో నూతన జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయంలో నిర్వహించిన జీవధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ అర్చకులు ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవాదాయ కమిటీ సభ్యులు, అర్చకులతో కలిసి మహోత్సవ కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అన్నా రాంబాబు మాట్లాడుతూ దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. చంద్రమౌళీశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి మహోత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.మహోత్సవానికి హాజరైన భక్తులు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నెహ్రూ బజార్ ప్రాంతం భక్తజన సందోహంతో నిండిపోయింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా నిర్వహించారు.జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవాన్ని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. ఆలయంలో రోజు మొత్తం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. భక్తుల రద్దీతో నెహ్రూ బజార్ ప్రాంతం సందడిగా మారింది.

# పాపాయిపల్లెలో వివాహ మహోత్సవం సందడి

## - వరుడు సాయిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## - పాల్గొన్న వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరి

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, బేస్తవారిపేట మండలం,పాపాయిపల్లె గ్రామంలో నిర్వహించిన వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన మంచా రంగమ్మ, కీ.శే. చెన్నకేశవులు కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.మంచా రంగమ్మ కుమారుడు వరుడు సాయి వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, గ్రామస్తులు, వైఎస్సార్సిపి నాయకులు హాజరయ్యారు.



వివాహ వేడుక కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వధూవరులకు ఆశీస్సులు అందించేందుకు పలువురు ప్రముఖులు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.వివాహ మహోత్సవంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంచా నాగమల్లేశ్వరి కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులతో కలిసి వివాహ వేడుకలో పాల్గొన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో వివాహ వేడుక పండుగ వాతావరణాన్ని తలపించింది.బంధుమిత్రుల సందడితో పాపాయిపల్లె గ్రామం కళకళలాడింది.వివాహానికి హాజరైన నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. వధూవరులకు పలువురు ఆశీస్సులు అందించారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# దళితులపై దాడులు సహించం

## - జడ శ్రవణ్ కుమార్ హెచ్చరిక



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మే 07( ప్రజా ప్రతిభ)

దళితులపై జరుగుతున్న దాడులను ఏమాత్రం సహించబోమని, బాధితులకు ఏ సమస్య వచ్చినా న్యాయ పోరాటంలో తాను ముందుంటానని ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మార్కాపురం జిల్లా మాల జేఏసీ మరియు మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ.. రిజర్వేషన్ వర్గీకరణ పేరుతో దళితులను విభజించి, వారి రిజర్వేషన్లను తొలగించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, అలాగే దళిత క్రైస్తవులకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులందరూ ఐక్యంగా పోరాడుతామని హెచ్చరించారు.ముఖ్యంగా ఎస్సీలు చర్చికి వెళ్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయనేది తప్పుడు ప్రచారమని, చర్చికి వెళ్లినంత మాత్రాన రిజర్వేషన్లు రద్దు కావని అశోక్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ అధ్యక్షులు శాంత కుమార్, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శామ్యూలు, గొట్టిముక్కల యోహాన్, జిల్లా ప్రధాన సలహాదారులు రాజశేఖర్, పి. శ్రీనివాసులు, జి. ఓబులు, ఎస్. రమేష్, పి. ప్రతాప్, కొప్పోలు ఏడుకొండలు, శాంత రావు, జిల్లా లక్ష్మీనారాయణ, కె.వి. కృష్ణారావు మరియు పెద్ద ఎత్తున దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రతి రెవెన్యూ సమస్యను పరిష్కరిస్తాం

## - మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి






మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మే 07 ( ప్రజా ప్రతిభ)


గ్రామస్థాయిలో ఉన్న ప్రతి రెవెన్యూ సమస్యను పరిష్కరించి రైతులకు, ప్రజలకు భరోసా కల్పిస్తామని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక నెల- ఒక ఊరు నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా గురువారం మార్కాపురం మండలంలోని రామచంద్రాపురం కొనకనమిట్ల మండలంలోని మంగాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ.. ఈ నూతన కార్యక్రమం ద్వారా రెవెన్యూ అధికారులు ప్రతి గురువారం ఒకే గ్రామంలో నెల రోజుల పాటు పర్యటిస్తారని తెలిపారు. తద్వారా జీరో ఖాతా భూములు, పొలం గట్ల సమస్యలు, ఆన్‌లైన్ తప్పులు వంటి ప్రతి సమస్యను నెల రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా భూ సమస్యలు ఉంటే ధైర్యంగా అధికారులకు అర్జీలు అందజేయాలని ఆయన కోరారు.గత వైసీపీ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అల్లకల్లోలం చేసిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. "గత పాలనలో వైసీపీ నాయకులు తమకు అనుకూలమైన వారి కోసం ఇతరుల భూములను ఆన్‌లైన్ చేసి సామాన్యులను మోసం చేశారు. పాస్ పుస్తకాలపై కూడా రాజకీయ నాయకుల బొమ్మలు ముద్రించి వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మా కూటమి ప్రభుత్వంలో అటువంటి తప్పులకు తావులేదు. ఇప్పుడు అధికారిక రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం" అని ఆయన వివరించారు.వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇప్పటికే మార్కాపురం జిల్లాను ప్రకటించామని, త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ (ఉద్యానవన కేంద్రం)గా మారుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో 6.40 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని, భవిష్యత్తులో యువతకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. ఏ ఒక్కరి పెన్షన్ తీసివేసే ప్రసక్తే లేదని, త్వరలోనే కొత్త పెన్షన్ల మంజూరు కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు.అనంతరం మంగాపురం గ్రామంలో మునగపాడు రెవెన్యూ విలేజ్ పరిధిలో మంజూరైన 520 నూతన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులపై దాడులు సహించం

## మంచా కుటుంబ వివాహ మహోత్సవంలో పాల్గొన్న అన్నా రాంబాబు

నూతన వధూవరులను సాయి, కల్యాణిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట మండలం పాపాయిపల్లె గ్రామంలో నిర్వహించిన మంచా కుటుంబ వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కీ.శే. మంచా చెన్నకేశవులు, రంగమ్మ కుటుంబానికి చెందిన సాయి, కల్యాణి వివాహ వేడుకకు బంధుమిత్రులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన వివాహ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామం మొత్తం సందడిగా మారింది.ఈ సందర్భంగా అన్నా రాంబాబు వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు.వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు. వివాహ మండపం బంధుమిత్రుల సందడితో కళకళలాడింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కుటుంబ బంధాలు, ఆప్యాయతలను మరింత బలపరిచే వేడుకలే వివాహ మహోత్సవాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శుభకార్యాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వధూవరులతో కలిసి ఫోటోలు దిగుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.పాపాయిపల్లె గ్రామంలో జరిగిన ఈ వివాహ మహోత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నూతన దంపతులను ఆశీర్వదించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలతో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## అరవింద్ -మనీష వివాహ మహోత్సవంలో పాల్గొన్న కెపి నాగార్జున రెడ్డి

- నూతన దంపతులను ఆశీర్వదించిన గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

గిద్దలూరు పట్టణానికి చెందిన రాచెర్ల సావిత్రి, మహేశ్వరరావు కుటుంబంలో జరిగిన అరవింద్ -- మనీష వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కెపి నాగార్జున రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకకు బంధుమిత్రులు, గ్రామస్తులు, వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన వివాహ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. వివాహ మండపం పూల అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా కెపి నాగార్జున రెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. వివాహానికి హాజరైన ప్రజలు కెపి నాగార్జున రెడ్డికి స్వాగతం పలికారు.వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. బంధుమిత్రులు వధూవరులతో కలిసి ఫోటోలు దిగుతూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వివాహాలు కుటుంబ బంధాలను మరింత బలపరిచే పవిత్ర వేడుకలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శుభకార్యాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. వివాహ మహోత్సవం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. గిద్దలూరు పట్టణంలో జరిగిన ఈ వివాహ వేడుక స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## - న్యాయ పోరాటంలో ముందుంటాం అంటూ జడ శ్రవణ్ కుమార్ హెచ్చరిక

మార్కాపురం జిల్లా మాల జేఏసీ, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):**

దళితులపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మార్కాపురం జిల్లా మాల జేఏసీ నాయకుడు జడ శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా న్యాయ పోరాటంలో ముందుండి పోరాడతామని స్పష్టం చేశారు. మార్కాపురంలో నిర్వహించిన మాల జేఏసీ నాయకులు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా మాల జేఏసీ నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దళితులపై జరుగుతున్న దాడులు, రిజర్వేషన్ వర్గీకరణ అంశం, దళితుల హక్కుల పరిరక్షణ వంటి పలు అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను చూస్తూ ఊరుకోబోమని అన్నారు. దళితులపై దాడులు జరిగితే చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. దళితుల హక్కుల రక్షణ కోసం ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ రిజర్వేషన్ వర్గీకరణ పేరుతో దళితులను విభజించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దళితుల ఐక్యతను బలహీనపరిచే ప్రయత్నాలను సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్‌ను 20 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చర్చిలకు వెళ్లే దళితులను వేరుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మతం మారినా సామాజిక పరిస్థితులు మారవని, దళిత క్రైస్తవులకు రాజ్యాంగ పరిరక్షణలు కొనసాగాలని అన్నారు. దళితుల హక్కులను కాలరాస్తే రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ దళితుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం సాధించడంలో ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు.యువత సామాజిక చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మార్కాపురం జిల్లా జేఏసీ అధ్యక్షుడు శాంత కుమార్ మాట్లాడుతూ దళితులపై దాడులు ఆగకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళితుల హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శామ్యూలు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో దళితులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని కోరారు. రాజ్యాంగబద్ధ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో గొట్టుముక్కల యోహాన్, రాజశేఖర్, కొప్పోలు ఏడుకొండలు, శాంతరావు, లక్ష్మీనారాయణ, కె.వి. కృష్ణారావు తదితర నాయకులు మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువకులు, నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశం మొత్తం దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రిజర్వేషన్ అంశాలపై చర్చలతో సాగింది. నాయకుల ప్రసంగాలకు హాజరైన వారు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. దళితుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

- జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు
- తెలుగు జాతి ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తికి అల్లూరి చిరస్మరణీయ ప్రతీక



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):**

స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరుడి త్యాగాలను స్మరించుకుంటూ పోలీసు సిబ్బంది మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తెలుగు జాతి ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు, పోరాట పటిమకు చిరస్థాయిగా నిలిచే ప్రతీక అని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల దమనకాండకు ఎదురు నిలబడి గిరిజనుల్లో చైతన్యం నింపిన మహనీయుడు అల్లూరి అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమర చరిత్రలో ఆయన పోరాటం ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయిందన్నారు.బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనతో గిరిజనులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వారిలో స్వేచ్ఛా స్ఫూర్తిని రగిలించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని ఎస్పీ వివరించారు. అడవుల్లో నివసించే అమాయక గిరిజనులను సమీకరించి బ్రిటిష్ సైన్యంపై సాయుధ పోరాటం సాగించడం అసాధారణ ధైర్యానికి నిదర్శనమన్నారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.అల్లూరి సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టమని, నేటి యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధి కోసం యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. దేశభక్తి, న్యాయం, ప్రజల హక్కుల కోసం అల్లూరి చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.జాతీయోద్యమ జ్వాలను రగిలించిన నిప్పుకణంగా అల్లూరి సీతారామరాజు నిలిచారని పలువురు అధికారులు కొనియాడారు. భారత బానిస సంకెళ్లను తెంచేందుకు ఆయన చేసిన త్యాగం అపారమని పేర్కొన్నారు. నిరుపేదలు, గిరిజనులు, అణగారిన వర్గాల కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన మహానుభావుడిగా అల్లూరిని స్మరించుకున్నారు.అల్లూరికి తుపాకీ శిక్షణ అందించిన వ్యక్తిగా పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన షేక్ మదీనా పేరు చరిత్రలో నిలిచిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ శిక్షణతోనే అల్లూరి తన అనుచరులకు గెరిల్లా యుద్ధ తంత్రాలను నేర్పించి బ్రిటిష్ అధికారులను గడగడలాడించారని పేర్కొన్నారు.1922 ఆగస్టు 22న ప్రారంభమైన మన్యం పోరాటం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని చరిత్రకారులు చెబుతున్న విషయాలను అధికారులు ప్రస్తావించారు. అల్లూరి నాయకత్వంలో గిరిజన యోధులు బ్రిటిష్ పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం అప్పట్లో బ్రిటిష్ పాలకులను ఉలిక్కిపడేలా చేసిందన్నారు.బ్రిటిష్ పాలకులు అల్లూరి పోరాటాన్ని అణచివేయడానికి ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ ఆయన ధైర్యసాహసాలకు భయపడాల్సి వచ్చిందన్నారు. చివరకు 1924 మే 7న కొయ్యూరు సమీపంలో అల్లూరిని పట్టుకొని ఎలాంటి విచారణ లేకుండానే కాల్చి చంపడం భారత చరిత్రలో దుర్ఘటనగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి కలలుగన్న స్వేచ్ఛ 1947 ఆగస్టు 15న దేశ ప్రజలకు లభించిందని పేర్కొన్నారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే నేడు ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరి త్యాగస్ఫూర్తిని కొనియాడిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయ యువత ఇలాంటి వీరులను ఎప్పటికీ మరవకూడదని ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు అమరత్వాన్ని స్మరించుకుంటూ పోలీసు సిబ్బంది నివాళులర్పించారు. మొత్తం కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

- గ్రామాల్లో భూ వివాదాలు లేకుండా అధికారులు పనిచేయాలి.
- కొమరోలు, రాచర్ల, అర్ధవీడు మండలాల్లో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పర్యటన.




**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆదేశించారు. గ్రామాల్లో భూ వివాదాలు లేకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా గురువారం కొమరోలు, రాచర్ల, అర్ధవీడు మండలాల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కొమరోలు మండలంలోని సూరవారిపల్లి, రాచర్ల మండలంలోని అనుమలపల్లి, అర్ధవీడు మండలంలోని బొల్లుపల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రీ సర్వే అంశాలు, పాస్ పుస్తకాల పంపిణీ, జాయింట్ ఎల్‌పీఎం సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న జాయింట్ ఎల్‌పీఎం సమస్యలను ఈ నెలాఖరు లోపు పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదా బైనమాలు, చేతిరాత పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం కల్పించిన రిజిస్ట్రేషన్ అవకాశాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధమైన హక్కులు కల్పించే దిశగా రెవెన్యూ శాఖ పనిచేయాలని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 206 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేసేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.గ్రామాల్లో ఎక్కువగా భూ వివాదాలే ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి సమస్యలు పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం రెవెన్యూ అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. భూ వివాదాలు, హద్దు సమస్యలు, వారసత్వ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.మార్కాపురం జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పనిచేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అధికారులు తెలిపారు. భూ రికార్డుల సవరణ, పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్ సమస్యలు, హద్దు వివాదాల పరిష్కారంపై ప్రజలు అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు.జాయింట్ కలెక్టర్ పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలను వివరించారు. సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ సేవలు గ్రామ స్థాయిలో ప్రజలకు చేరేలా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించేలా సాగాయి.జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.

# జాతీయ స్థాయిలో మార్కాపురం ఖ్యాతి చాటిన వంశీధర్ రెడ్డి

- జెఈఈ మెయిన్స్‌లో 93వ ర్యాంక్ సాధించిన యువ ప్రతిభకు ఘన సన్మానం
- అన్నా రాంబాబు చేతుల మీదుగా సత్కారం
- పిఎల్పి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి విజయోత్సవ సభ వైభవంగా నిర్వహణ






**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,,జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 93వ ర్యాంక్ సాధించి,మార్కాపురం ప్రాంత ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన, యువ విద్యార్థి ఉప్పులూరి వంశీధర్ రెడ్డికి గురువారం మార్కాపురంలో ఘన సన్మాన సభ నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ (పిఎల్పి) ఆధ్వర్యంలో,జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థి విజయోత్సవ సభగా మారింది. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేతుల మీదుగా విద్యార్థిని ఘనంగా సత్కరించడంతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం పందిళ్లపల్లె గ్రామానికి చెందిన ఉప్పులూరి సుధాకర్ రెడ్డి కుమారుడు వంశీధర్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వచ్చాడు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో జెఈఈ మెయిన్స్ పరీక్షలకు సిద్ధమై దేశవ్యాప్తంగా, 93వ ర్యాంక్ సాధించడం ఇప్పుడు మొత్తం ప్రాంతానికే గర్వకారణంగా మారింది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో ఇలాంటి అరుదైన ప్రతిభ కనబరచడం పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంశీధర్ రెడ్డి సాధించిన విజయాన్ని గుర్తిస్తూ, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ప్రత్యేకంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విద్య ద్వారా మాత్రమే యువత ఉన్నత స్థాయికి చేరగలదనే సందేశాన్ని ఈ సభలో బలంగా వినిపించింది. మార్కాపురం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, నాయకులు, అభిమానులు, గ్రామస్తులు హాజరయ్యారు. సభ ప్రాంగణం మొత్తం అభినందనలతో మార్మోగింది. వంశీధర్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు.సభలో పలువురు నాయకులు విద్యార్థి విజయాన్ని కొనియాడుతూ మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం ఉంటే దేశ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించగలరని అన్నారు. వంశీధర్ రెడ్డి సాధించిన ర్యాంక్ కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు మొత్తం ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. చదువుపై దృష్టి పెట్టి కష్టపడి ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నా రాంబాబు సూచించారు. గ్రామీణ యువత ఆత్మవిశ్వాసంతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వంశీధర్ రెడ్డి విజయం మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఘన సన్మాన సభ నిర్వహించిన పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్‌ను అన్నా రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. యువతలో విద్యాపట్ల చైతన్యం తీసుకురావడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిభను గౌరవించడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ప్రతిభలు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు, ప్రోత్సాహం లేక చాలామంది వెనుకబడుతున్నారని అన్నారు. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన సభ నిర్వహించామని చెప్పారు. వంశీధర్ రెడ్డి సాధించిన విజయం యువతకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని వంశీధర్ రెడ్డి నిరూపించాడన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో ప్రతిభ కనబరిచే యువతకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ కుమారుడు సాధించిన విజయం పందిళ్లపల్లె గ్రామానికే గౌరవం తీసుకువచ్చిందన్నారు. తమ కుమారుడిని ఆశీర్వదించిన నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం కార్యక్రమం విద్యార్థి విజయోత్సాహంతో సందడిగా సాగింది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో వెలుగొందిన వంశీ...

# వివాహ మహోత్సవాల్లో పాల్గొన్న అన్నా రాంబాబు

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం, గిద్దలూరు పట్టణాల్లో నిర్వహించిన వివాహ మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకుల సందడితో ఘనంగా జరిగాయి.మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలో తిప్పనబోయిన కోటేశ్వరరావు, జ్యోతి కుటుంబంలో జరిగిన వివాహ మహోత్సవానికి అన్నా రాంబాబు హాజరయ్యారు. నూతన వధువు వర్షను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ మండపంలో కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ వివాహాలు కుటుంబ బంధాలను మరింత బలపరిచే పవిత్ర వేడుకలని పేర్కొన్నారు. నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం గిద్దలూరు పట్టణంలోని తిరుమల కన్వెన్షన్ హాల్‌లో జరిగిన రాచెర్ల కుటుంబ వివాహ మహోత్సవానికి కూడా అన్నా రాంబాబు హాజరయ్యారు. గిద్దలూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సోదరుడు మహేశ్వరరావు కుమారుడు అరవింద్, మనిష వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహానికి హాజరైన బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తలు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ మండపం మొత్తం సందడిగా మారింది. పూల అలంకరణలు, సంప్రదాయ కార్యక్రమాలతో వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా అన్నా రాంబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సామాజిక బంధాలను మరింత బలపరిచే సందర్భాలే ఇలాంటి శుభకార్యాలని అన్నారు. ప్రజల మధ్య అనుబంధాలను పెంచే కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.రెండు వివాహ మహోత్సవాల్లో కూడా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వధూవరులతో కలిసి ఫోటోలు దిగుతూ ఆశీస్సులు అందించారు. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు.మార్కాపురం, గిద్దలూరు పట్టణాల్లో జరిగిన ఈ వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. బంధుమిత్రుల సందడితో వివాహ మండపాలు కళకళలాడాయి.

# హెచ్ఐవి నియంత్రణ లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలి

- 95-95-99 లక్ష్యాన్ని 2026 డిసెంబర్ లోపు చేరుకోవాలి.
- స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలి

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):**

హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మరియు నిర్మూలనలో భాగంగా నిర్దేశించిన 95–95–99 లక్ష్యాన్ని 2026 డిసెంబర్ లోపు తప్పనిసరిగా చేరుకోవాలని ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాల హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సమీకృత వ్యూహం దిశా క్లస్టర్ ప్రివెన్షన్ మేనేజర్ ఎస్కే అమీన్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.గురువారం మేదరమెట్లలోని హెల్ప్ పి.యు ప్రధాన కార్యాలయంలో అద్దంకి, నాగులప్పలపాడు, కొరిశపాడు, మార్టూరు మండలాలకు చెందిన ఔట్రీచ్ వర్కర్లు, పీర్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్ప్ పి.యు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్కే అమీన్ మాట్లాడుతూ జిల్లాల్లో హెచ్ఐవి బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధి సోకిన ప్రారంభ దశలోనే బాధితులను గుర్తిస్తే వారికి ప్రభుత్వ ఏఆర్టి కేంద్రాల ద్వారా మందులు అందించి ఎక్కువకాలం జీవించే అవకాశాన్ని కల్పించవచ్చని తెలిపారు. ప్రివెన్షన్ యూనిట్లలో పనిచేస్తున్న పీర్ ఎడ్యుకేటర్లు, ఔట్రీచ్ వర్కర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.బాధితులను గుర్తించడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడినట్లేనని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాప్తి నివారణలో క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యత చాలా కీలకమని అన్నారు. సమాజంలో అపోహలు తొలగించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎన్‌విఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ కొత్తగా లైంగిక వృత్తిలోకి వచ్చే వారిని గుర్తించి వారికి సుఖవ్యాధులు, హెచ్ఐవి వ్యాప్తి చెందకుండా అవగాహన కల్పించాలని అన్నారు. కండోమ్ వినియోగంపై స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు.లైంగిక సంబంధాల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.యువతలో మాదకద్రవ్యాల వినియోగం, విచ్చలవిడి శృంగార ప్రవర్తన వల్ల హెచ్ఐవి వ్యాప్తి పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్ఐవి నియంత్రణను ఉద్యోగంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి పనిచేయాలని సిబ్బందికి సూచించారు. లైంగిక వృత్తిలో ఉన్న మహిళల పిల్లలకు విద్య, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూడాలని కోరారు.బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం దిశా క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు క్రమం తప్పకుండా









మందులు వాడుతున్నారో లేదో సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు.బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో తరచూ వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాన్స్‌జెండర్లను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా సహకరించాలని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి సోకినట్లు గుర్తించిన వారికి సరైన వైద్య సేవలు అందేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. బాధితుల వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.హెచ్ఐవి, ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ నంబర్ 1097పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధిపై అపోహలు తొలగించాలని తెలిపారు.సమావేశంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎన్‌విఎస్ రామ్మోహన్, హెల్ప్ పి.యు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి సాగర్, ప్రోగ్రాం మేనేజర్ బి. దుర్గ సురేంద్ర, ఎం.ఈ.ఏ పి. మహేష్, ఔట్రీచ్ వర్కర్లు వి. మల్లేశ్వరి, ఆర్. కృష్ణవేణి, టి. దుర్గాభవాని, ఎం. మల్లేశ్వరి, ఎస్కే ఫామిత, టి. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.హెచ్ఐవి నియంత్రణ లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారానే హెచ్ఐవి వ్యాప్తిని నియంత్రించవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.

# రాయవరం ఎస్టేట్ వద్ద రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం
- తీవ్రంగా గాయపడిన యువకుడు ఆసుపత్రికి తరలింపు




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం సమీపంలోని రాయవరం ఎస్టేట్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై ఆగి ఉన్న బస్సును వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.స్థానికుల వివరాల ప్రకారం రాయవరం ఎస్టేట్ సమీపంలోని భారత్ పెట్రోలియం బంక్ వద్ద ఎస్ఎల్వీటి బస్సు ఆగి ఉంది. బస్సుకు సంబంధించిన టైర్లు మారుస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది.ప్రమాదం తీవ్రతకు ద్విచక్ర వాహనం దెబ్బతినగా, వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి రోడ్డుపై పడిపోయి గాయపడ్డాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తికి సహాయం అందించారు.అనంతరం అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి సమీప ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో రోడ్డుపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. స్థానికులు వాహనాలను పక్కకు మళ్లించి రాకపోకలను నియంత్రించారు. గాయపడిన వ్యక్తి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియరాలేదు.రోడ్డుపై వాహనాలు నిలిపిన సమయంలో తగిన హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా రాత్రి, సాయంత్ర వేళల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిసింది.రాయవరం ఎస్టేట్ ప్రాంతంలో తరచూ భారీ వాహనాలు రోడ్డుపై నిలిపివేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి భద్రతపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సాయి - కళ్యాణి వివాహ మహోత్సవంలో పాల్గొన్న కెపి నాగార్జున రెడ్డి

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన**

**గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి**

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,బేస్తవారిపేట మండలం పాపాయిపల్లె గ్రామంలో నిర్వహించిన సాయి -- కళ్యాణి వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కెపి నాగార్జున రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పాపాయిపల్లె గ్రామానికి చెందిన మంచా రంగమ్మ కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, గ్రామస్తులు, వైఎస్సార్సిపి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కీ.శే. చెన్నకేశవులు కుటుంబంలో జరిగిన వివాహ వేడుక పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ సందర్భంగా కెపి నాగార్జున రెడ్డి వధూవరులు సాయి, కళ్యాణిని ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.వివాహ మండపం బంధుమిత్రుల సందడితో కళకళలాడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన వివాహ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు. వధూవరులకు పలువురు నాయకులు ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వివాహాలు కుటుంబ బంధాలను మరింత బలపరిచే శుభకార్యాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి



వేడుకలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. నూతన దంపతులతో కలిసి ఫోటోలు దిగుతూ శుభాకాంక్షలు తెలిపారు.పాపాయిపల్లెలో జరిగిన ఈ వివాహ మహోత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## వేసవిలో ట్రాఫిక్ సిబ్బంది

# సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**- సమ్మర్ వెల్ఫేర్ కిట్లను అందజేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**- విధుల్లో ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచన**










**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మే 07, (ప్రజా ప్రతిభ):**

వేసవి ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల సంక్షేమానికి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎండ తీవ్రతలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమ్మర్ వెల్ఫేర్ కిట్లను పంపిణీ చేశారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రిని అందజేశారు.సమ్మర్ వెల్ఫేర్ కిట్లలో ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించే హ్యాట్లు, సన్ గ్లాసులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. రోజంతా రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది మండుటెండల్లో, దుమ్ము, ధూళి మధ్య విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎండ తీవ్రతలో పనిచేసే సిబ్బంది స్వీయ రక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు తరచూ నీరు తాగుతూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వడదెబ్బ వంటి ప్రమాదకర పరిస్థితుల నుంచి రక్షణ పొందేందుకు ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు.రవాణా వ్యవస్థ సాఫీగా కొనసాగడంలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించే క్రమంలో తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వేసవి కాలంలో అవసరమైన రక్షణ సామగ్రిని అందజేయడంపై ట్రాఫిక్ సిబ్బంది ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. మండుటెండల్లో విధులు నిర్వహించే సమయంలో ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, శ్రీనివాసులు, మాల్యాద్రి, శివప్రసాద్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం సిబ్బంది సంక్షేమంపై అవగాహన కల్పించేలా సాగింది.

## వర్షిత -- నవీన్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొన్న కెపి నాగార్జున రెడ్డి

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన**

**గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో నిర్వహించిన వర్షిత -- నవీన్ కుమార్ వివాహ మహోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కెపి నాగార్జున రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కాకర్ల గ్రామానికి చెందిన సంద్రపాటి భీమయ్య, మేరిమణి కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, గ్రామస్తులు, వైఎస్సార్సిపి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వధువు వర్షిత, వరుడు నవీన్ కుమార్ వివాహ వేడుక సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కెపి నాగార్జున రెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.వివాహ మండపం బంధుమిత్రుల సందడితో కళకళలాడింది. కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించారు. వధూవరులకు పలువురు నాయకులు ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకలో పాల్గొన్న వారంతా నూతన దంపతులతో కలిసి ఫోటోలు దిగుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వివాహాలు కుటుంబ బంధాలను మరింత బలపరిచే పవిత్ర వేడుకలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శుభకార్యాలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. వివాహ మహోత్సవం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. కాకర్ల గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుక స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## జంకే చెన్నారెడ్డి మృతికి నివాళులు

**– కుటుంబ సభ్యులను పరామర్శించిన**

**కేపీ కొండారెడ్డి, కేపీ నాగార్జున రెడ్డి**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మే 07, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం వేములకోట గ్రామానికి చెందిన జంకే చెన్నారెడ్డి మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జంకే చెన్నారెడ్డి పార్థీవదేహానికి మాజీ ఎమ్మెల్యేలు కేపీ కొండారెడ్డి, కేపీ నాగార్జున రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐసిడిసి మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి వేములకోట గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నారెడ్డి మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.గ్రామ ప్రజలతో ఆప్యాయ సంబంధాలు కలిగిన చెన్నారెడ్డి మృతి పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో పెద్దమనిషిగా గుర్తింపు పొందిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేపీ కొండారెడ్డి మాట్లాడుతూ చెన్నారెడ్డి సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా ఆయన నిలిచిపోయారని పేర్కొన్నారు. కుటుంబానికి ఈ లోటు తీరనిదని తెలిపారు.కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ చెన్నారెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.మృతదేహానికి నాయకులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చెన్నారెడ్డికి తుదివీడ్కోలు పలికారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వేములకోట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఇక విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు

**- మంత్రి నారా లోకేష్ కీలక**

**అమరావతిమే 07, (ప్రజా ప్రతిభ):**

పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యను ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నంహాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వివరాలు డ్యాష్‌బోర్డులో అందుబాటుత్వరలో ప్రజలకు సైతం ఈ డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తెస్తామని స్పష్టీకరణఉత్తమ విధానాలకు కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామన్న సీఎం చంద్రబాబురాష్ట్ర విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ, ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించబోతున్నట్టు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును దీని ద్వారా పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. “విద్యాశాఖకు సంబంధించి ఒక సమగ్రమైన కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్) డ్యాష్‌బోర్డును రూపొందించాం. విద్యార్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వంటి కీలక అంశాలను ఇందులో పొందుపరిచాం. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఈ డ్యాష్‌బోర్డు కలెక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది” అని వివరించారు. ‘డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా’ తమ లక్ష్యమని, త్వరలోనే ఈ డ్యాష్‌బోర్డును ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేసేందుకు జిల్లాల కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా, స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తున్నట్టు తెలిపారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి.



# బాలీవుడ్‌లో ఆ సినిమా సీక్రెట్ చేప్పేసిన సాయిపల్లవి!

-ఏక్ దిన్- చిత్రంతో సాయి పల్లవి బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో అమ్మడు ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించింది. ఇటీవలే రిలీజ్ అయిన సినిమాకు డివైడ్ టాక్ వచ్చింది. సాయి పల్లవి పాత్రకు మాత్రం గుర్తింపు దక్కింది. నటన పరంగా అమ్మడు పాసై పోయింది. అయితే ఈ సినిమాతోనే సాయి పల్లవి బాలీవుడ్ లో లాంచ్ అవ్వడానికి గల కారణాలు ఏంటి? అనే కొంత డిస్కషన్ కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా సాయిపల్లవి అందుకు గల కారణాన్ని రివీల్ చేసింది. -ఏక్ దిన్- కథ విన్న వెంటనే ఆమెకు హాలీవుడ్ క్లాసిక్ చిత్రం -బిఫోర్ సన్‌రైజ్- గుర్తొచ్చింది.

ఒకే రోజులో సాగే కథ ఇది. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణలు, వారి భావోద్వేగాల చుట్టూ తిరిగే ఆ హాలీవుడ్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. -ఏక్ దిన్- స్క్రిప్ట్‌లో కూడా అదే తరహా స్వచ్ఛత, గాఢత ఉండటంతో సాయి పల్లవి మరో ఆలోచన లేకుండా ప్రాజెక్టును ఓకే చేసినట్లు తెలిపింది. సాధారణంగా బాలీవుడ్ అరంగేట్రం అంటే? హీరోయిన్లు భారీ కమర్షియల్ హంగులు, గ్లామర్ ఉన్న సినిమాలను ఎంచుకుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రనే ఎంచుకుంది.

-నేను ఎప్పుడూ కథలోని లోతును, నా పాత్ర ఇచ్చే సంతృప్తిని మాత్రమే చూస్తాను. బిఫోర్ సన్‌రైజ్ లాంటి క్లాసిక్ వైబ్‌ని ఈ కథలో చూసినప్పుడు ఒక నటిగా నాలోని ఆసక్తిని అది రేకెత్తించింది- అని వెల్లడించింది. ఈ నిర్ణయంతో ఆమెలోని కళాత్మక దృక్పథాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ సినిమాలో సాయి పల్లవి సాధారణ అమ్మాయిగా, ఎంతో సహజంగా కనిపిస్తుంది. కేవలం మాటలు, చూపులతోనే హావభావాలను పలికించాల్సిన పాత్ర ఇది. హాలీవుడ్ సినిమాల్లో ఉండే ఆ నెమ్మదైన కథనం, పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీని ఈ సినిమా ద్వారా బాలీవుడ్ ప్రేక్షకులకు అందించొచ్చని అమ్మడు బలంగా నమ్మింది.



సాయి పల్లవి నటనలోని సహజత్వం పాత్రకు మరింత ప్రాణం పోసిందని, జునైద్ ఖాన్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా ఎంతో హుందాగా ఉందని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. ప్రాంతీయ భాషా నటిగా ఉండి హిందీలో తొలి ప్రయత్నంలోనే ఇలాంటి ప్రయోగాత్మక కథను ఎంచుకోవడం సాహసమే అని చెప్పాలి. కానీ సాయి పల్లవికి ఉన్న నేచురల్ స్టార్ ఇమేజ్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్ గా కలిసొచ్చింది. బాలీవుడ్ ప్రేక్షకులు కూడా ఆమెలోని ప్రతిభను గుర్తించి ఆదరిస్తున్నారు. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ -రామాయణ్- లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సీత పాత్రలో నటించనుంది. ఈ సినిమా విజయం తర్వాత సాయి పల్లవి స్టార్ డమ్ బాలీవుడ్ లో ఆకాశాన్నే అంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.



# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ

టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహిధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# 'టాప్' లేపిన సన్ రైజర్స్..

ఐపీఎల్ 2026 సీజన్లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ దుమ్ము రేపింది. బుధవారం టేబుల్ టాపర్ పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 33 పరుగులతో ఘనవిజయం సాధించింది. దీంతో తొలిసారిగా టోర్నీలో టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. అంతకుముందు స్థానిక హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 69, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అనుకున్న స్థాయిలో రాణించలేకపోయింది. ఓవర్లన్నీ ఆడిన పంజాబ్ .. 7 వికెట్లకు 202 పరుగులు చేసి, ఓడిపోయింది. వన్ డౌన్ బ్యాటర్ కూపర్ కాన్లీ సూపర్బ్ సెంచరీ (59 బంతుల్లో 107 నాటౌట్, 7 ఫోర్లు, 8 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో పాట్ కమిన్స్, శివాంగ్ కుమార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఏడు విజయాలతో టేబుల్ టాప్ ప్లేస్ ను సన్ రైజర్స్ దక్కించుకుంది. మరోవైపు పంజాబ్ కు ఇది వరుసగా మూడో ఓటమి కావడం విశేషం. గురువారం జరిగే మ్యాచ్‌లో రాయల్ చాలేంజర్స్ బెంగళూరుతో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. భారీ స్కోరుతో బరిలోకి దిగిన పంజాబ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. సూపర్ ఫామ్ లో ఉన్న ప్రియాంశ్ ఆర్య (1) తొలి ఓవర్లోనే ఔట్ కావడం షాకింగ్ గా మారింది. తర్వాతి ఓవర్ లోనే మరో విధ్వంసక ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ (3) కూడా వెనుదిరగడంతో పంజాబ్ కోలుకోలేకపోయింది. ఈ సీజన్ లో వీరిద్దరూ మెరుపు ఆరంభాలను ఇస్తూ, రాణిస్తున్నారు. అయితే వరుస బంతుల్లో వీరిద్దరూ వెనుదిరగడంతో పంజాబ్ కష్టాల్లో పడింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (5)ను ఇషాన్ మలింగా బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత మార్కస్ స్టొయినిస్ (28) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే శివాంగ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి, కీపర్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. మరోవైపు నాలుగు వికెట్లు పడినా, కాన్నోలీ ఏమాత్రం వెనుకంజ వేయలేదు. చకచకా పరుగులు సాధిస్తూ, వేగంగా ఆడాడు. దీంతో పవర్ ప్లేలో 57 పరుగులు వచ్చాయి. సూర్యాంశ్ షెడ్గే (25) తనకు మంచి సహకారం అందించాడు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 47 పరుగులు జోడించడంతో పంజాబ్ కాస్త కోలుకున్నట్లు అయింది. ఈ దశలో 34 బంతుల్లో అర్థ సెంచరీ చేసిన కాన్నోలీ, అన్ స్టాపబుల్ గా అనిపించాడు. మరోవైపు షెడ్గే ఔటైన తర్వాత శశాంక్ సింగ్ (4), మార్కో యన్సెన్ (19) విఫలమైనా తను మాత్రం చివరికంటా నిలిచాడు. ఈక్రమంలో 57 బంతుల్లో సెంచరీని కంప్లీట్ చేసుకున్నాడు. అతని పోరాటంతో పంజాబ్ రన్ రేట్ పడిపోకుండా ఓటమి పాలైంది. ఇక చక్కగా బౌలింగ్ చేసిన సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



# క్లారిటీ లేకుంటే టాప్ ప్లేయర్స్ ఉన్నా వేస్టే: రిషభ్ పంత్

క్లారిటీ లేకుండా క్రికెట్‌లో రాణించడం కష్టమని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. స్పష్టత లేనప్పుడు జట్టులో ఎంత పెద్ద ప్లేయర్లు ఉన్నా వృథానేనని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో లక్నో వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన రిషభ్ పంత్.. తమ జట్టును గాయాల బెడద వేధిస్తోందని తెలిపాడు. దాంతో తుది జట్టులో పలు మార్పులు చేశామని వెల్లడించాడు. 'మా జట్టులో కొందరు ఆటగాళ్లకు గాయాలయ్యాయి. అందుకే ఇంగ్లిస్ స్థానంలో అర్షిన్ కుల్కర్ణి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లిస్‌కు స్వల్ప గాయమైంది. మోహ్సిన్‌కు కూడా చిన్న గాయమైంది. దాంతో మణిమారన్ సిద్ధార్థ్ స్థానంలో షాబాజ్ అహ్మద్ బరిలోకి దిగాడు. మేం మరింత క్లారిటీతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. మేమంతా అగ్రశ్రేణి ఆటగాళ్లమని మాకు తెలుసు. కానీ కొన్నిసార్లు క్రికెట్‌లో స్పష్టత లోపించినప్పుడు ఇలా పరాజయాలు ఎదురవుతుంటాయి. కాబట్టి చాలా వరకు మేం స్పష్టత గురించి మాట్లాడుకుంటున్నాం. బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా కొన్ని మార్పులు ఉన్నాయి. కాబట్టి వీటిని పరిష్కరించి వచ్చే సీజన్ నాటికి సిద్ధమవుతామని ఆశిస్తున్నాం. టీ20 క్రికెట్‌లో స్థిరమైన వాతావరణం ఉండటం చాలా అవసరం. కానీ అదే సమయంలో మార్పులు అవసరమైనప్పుడు ఆ మార్పులు చేయగలగాలి. ఎందుకంటే ప్రతిసారీ ఒకే పని చేయడం వల్ల ఒకే రకమైన ఫలితం రాకపోవచ్చు. కాబట్టి కొన్నిసార్లు కొత్తగా ప్రయత్నించాలి. ముఖ్యంగా ప్రస్తుతం మేం ఉన్న స్థితిలో ప్రయోగాలు చేయడం తప్పేం కాదు. ఇది 180-190 స్కోరు వచ్చే వికెట్‌లా కనిపిస్తోంది. గతంలో జరిగిన చాలా మ్యాచ్‌ల కంటే ఇది మెరుగైన వికెట్.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన రజత్ పాటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. 'చిన్నస్వామి స్టేడియం తరహాలో ప్రేక్షకుల గోల లేకపోయినా.. ఇప్పటికీ సందడిగానే ఉంది. ఇది గట్టి ఉపరితలం అని నేను భావిస్తున్నా. ఇది నల్ల రేగడి నేల పిచ్. పైగా ఇక్కడ గత 4-5 మ్యాచ్‌ల్లో తక్కువ స్కోర్లు నమోదయ్యాయి. మేం ప్రత్యర్థిని వీలైనంత తక్కువ స్కోరుకు పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాం.గత మ్యాచ్ తర్వాత మాకు సుదీర్ఘ విరామం లభించింది. అందరూ మంచి మానసిక స్థితిలో కనిపిస్తున్నారు. ఆరు ఏడు రోజుల కష్టపడి చేసిన శిక్షణ తర్వాత మేం మళ్లీ కలిశాం. నేను చెప్పినట్లుగా.. టోర్నీ ఆసాంతం అందరూ బాగా రాణిస్తున్నారు. మేం ఈ గేమ్ కోసం ఎదురు చూస్తున్నాం. మేం పాత జట్టుతోనే బరిలోకి దిగుతున్నాం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341